కర్నూలు | నంద్యాల వార్త
16 ఆగస్టు, 2024 శుక్రవారం పేజీలు 4

# కలెక్టరేట్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నంద్యాల,ఆగస్టు 15,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 78వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి. గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా జాతీయ పతాకాన్ని ఎగురవేసి సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాలడుతు మన దేశ ఉజ్వల భవిషత్తు కోసం మనమేమి చేయాలన్నది దృష్టిలో పెట్టుకొని ఆ స్ఫూర్తితో ముందుకు వెళ్ళి ప్రయత్నించి పని చేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. దేశ సామాజిక, రాజకీయ,ఆర్థిక పరిస్థితులను బేరీజు వేసుకొని ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ ప్రపంచ దేశాలతో పోటీపడుతు భారతదేశం అత్యుత్తమ స్థాయికి దూసుకుపోవాలని కలెక్టర్ అకాంక్షించారు. మనమందరం మంచి జిల్లాలో ఉన్నామని చిన్న నీటి బిందువులే మహా సముద్రమైనట్లుగా టీం స్పిరిట్‌తో ప్రతి ఒక్కరు జిల్లా అభివృద్ధికి సంక్షేమానికి సహాకరించాలని కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డి.ఆర్.ఓ.పద్మజ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారిపై.. రోడ్డు ప్రమాదం



**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 15, ప్రభాతవార్తః** ఈతాౖద్రపాడు గ్రామానికి చెందిన గ్రామస్థులు కూలీ పనుల నిమిత్తం కూలీ చేసుకునేందుకు తెలంగాణ, జోగులాంబ గద్వాల జిల్లా వైపు వెళ్తుండగా గురువారం 44వ జాతీయ రహదారిపై ఉండవల్లి డాబా దగ్గర ఆటో బోల్తాపడి ఒకరు అక్కడికక్కడే మరణించగా మిగతావారిని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా మరోకరు కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఆటోలో మొత్తం 17 మంది ప్రయాణిస్తుండగా 15 మంది గాయాలపాలయ్యారు. వీరిలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.



# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ.. వేడుకలు..!

- జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి టి.జి.భరత్
- చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ముందడుగు
- ఉచిత ఇసుక పాలసీకి ప్రజాధరణ
- రాష్ట్రంలో పారిశ్రామిక రంగం పరుగులు
- రెవెన్యూ సదస్సుల్లో భూ ఆక్రమాలపై చర్యలు
- దేశంలోనే మన రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుదాం





స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. గురువారం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ ముఖ్య అతిథిగా పాల్గొని పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకావిష్కరణ గావించారు. అనంతరం మంత్రి వర్యులు టి.జి.భరత్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ లతో కలిసి కవాతు వాహనం నుండి సాయుధ దళ పరిశీలన చేశారు..ఏ ఆర్, సివిల్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్, హోమ్ గార్డ్స్, ఫైర్, స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్లాటూన్లు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి.రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో చేపట్టి, అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు మంత్రి వర్యులు టి.జి.భరత్ సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం ప్రభుత్వానికి మెరుగైన సేవలదించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను మంత్రి వర్యులు అందచేశారు. వేడుకల్లో ఎమ్మెల్సీ మధుసూదన్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, ఎస్పీ జి.బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ బి.నవ్య, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి ఇతర ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్వాతంత్ర సమర యోధుల కుటుంబాలు, విద్యార్థులు, ప్రజలు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.





• వివరాలు 2లో

**కర్నూలు, ఆగస్ట్ 15, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పుతో కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించింది. ప్రజలు ఇచ్చిన తీర్పును వమ్ము చేయకుండా సుపరిపాలన అందించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ప్రజల ఆకాంక్షలు, మనోభావాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తోంది. సుపరిపాలనకు నాంది పలుకుతూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తొలిరోజే 5 కీలకమైన ఫైళ్ల పై సంతకాలు చేసి ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకున్నారు.

## పరమ పవిత్రం.. వరలక్ష్మి వ్రతం..!

- శ్రావణ వరలక్ష్మి వ్రతం.. సకల శుభాలకు ఆరంభం..
- రావమ్మా..మహాలక్ష్మి రావమ్మా.. - నేడు వరలక్ష్మి వ్రతం..



**కోసిగి, ఆగస్టు 15, ప్రభాతవార్త** "లక్ష్మీం క్షీరసాగర తనయాం, శ్రీరంగధామేశ్వరం, దాసీభూత సమస్త దేవవనితాం లోకైక దీపాంకురాం, శ్రీమన్మంద కటాక్ష లబ్ధి విభవ బ్రహ్మేంద్ర గంగాధరాం, త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం, వందే ముకుంద ప్రియం, మాతార్నమామి కమలే కమలాయతాక్షి..శ్రీ విష్ణు హృత్ కమలవాసిని విశ్వమాత: శ్రీరోదజే కమల కోమల గర్భకోనే లక్ష్మీ ప్రతీద సతతం నమతా శరణ్యే".. వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మి దేవిని మహిళలు పూజిస్తారు.. శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మి వ్రతం నిర్వహించుకోవడం సంప్రదాయంగా వస్తోంది.. ఈ వ్రతాన్ని ముఖ్యంగా వివాహిత స్త్రీలు ఆచరిస్తారు.. సకల ఐశ్వర్యాలు లక్ష్మిదేవి అనుగ్రహంతో సిద్ధిస్తాయి కాబట్టి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం గృహిణులు ఈ వ్రతాన్ని నిర్వహిస్తారు.. ఈ పండుగ కోసం మహిళలు ఏడాదిపాటు ఎంతో ఓపికతో ఎదురుచూస్తారు.. వారం రోజుల ముందు నుంచే మహిళలు ఈ వేడుక నిర్వహించేందుకు ఏర్పాట్లు ప్రారంభించడం విశేషం..వరలక్ష్మి అంటే వరుడితో కూడిన లక్ష్మి అనే అర్థం కూడా ఉంది.. వర అంటేశ్రేష్టమైనదని అర్థం కూడా ఉంది..వరాలిచ్చే వ్రతాన్ని ఆచరించడానికి ఏ నిష్టలు, నియమాలు, మడులు అవసరం లేదు.. నిశ్చలమైనభక్తి, ఏకాగ్రత ఉంటే చాలు అంటున్నారు..వరలక్ష్మి వ్రతం ఎంతో మంగళకరమైనది.. ఈ వ్రతాన్ని చేయడం వల్ల లక్ష్మిదేవి కృపాకటాక్షాలు కలిగి ఐశ్వర్యం, సకల శుభాలు కలుగుతాయని పెద్దలు చెబుతున్నారు.. స్త్రీలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకుఈ వ్రతం ఆచరించడం తప్పనిసరి.. లక్ష్మిదేవి సంపదలనిచ్చే తల్లి..సంపదలంటే కేవలం ధనం మాత్రమే కాదు.. ధాన్య, పశు,గుణ, జ్ఞాన సంపదలెన్నో ఉన్నాయి.. శ్రావణ మాసం రెండో శుక్రవారం లేదా తదుపరి వచ్చే శుక్రవారం ఈ వ్రతాన్ని ఆచరిస్తారు.. తద్వారా లక్ష్మి ప్రసన్నత కలుగుతుందని మహిళల నమ్మకం..

**శుక్రవారం వరలక్ష్మికి ప్రీతికరం:**

లక్ష్మిదేవిని గురు, శుక్రవారాల్లో ప్రత్యేకంగా పూజిస్తారు.. ఈరోజుల్లో దేవిని ప్రసన్నం చేసుకుని ఆమె ఆశీస్సులు పొందేందుకు వ్రతాలు చేస్తారు..అంతేకాక లక్ష్మిదేవికి ప్రీతికరమైన స్తోత్రాలు, స్తుతులు పఠిస్తారు.. అయితే లక్ష్మి ఆరాధనకు శుక్రవారం మంచిదని భావించడానికి ఓ కారణం ఉంది.. రాక్షసుల గురువు శుక్రాచార్యుడు.. ఈ శుక్రాచార్యుడి పేరుపై శుక్రవారం ఏర్పడిందని పురాణాలు చెబుతున్నాయి.. శుక్రచార్యుడి తండ్రి భృగు మహర్షి.. ఈ భృగు మహర్షి బ్రహ్మదేవుడి సంతానంలో ఒకరు. ఇతను లక్ష్మిదేవికి తండ్రి కూడా.. అందుకే లక్ష్మిదేవికి భార్గవి అని పేరు కూడ వచ్చింది.. ఈ విధంగా లక్ష్మిదేవికి శుక్రాచార్యుడు సోదరుడు.. అందుకే శుక్రవారమంటే లక్ష్మిదేవికి ఎంతో ప్రీతికరమైనదని భావిస్తారు.. విష్ణు ఆరాధనలోనూ లక్ష్మిపూజకు ప్రాధాన్యం ఉంది.. లక్ష్మిదేవి అనుగ్రహంతో కాని విష్ణుమూర్తిని దరిచేరలేము..సదాచారం, సత్‌ప్రవర్తన లక్ష్మిదేవికి ఆహ్వానాలు.. ఇవి ఉంటే లక్ష్మిదేవి, విష్ణుమూర్తి అనుగ్రహాలను పొందవచ్చని వేదపండితులు తెలుపుతున్నారు..

**అష్ట లక్ష్మిలలో వరలక్ష్మి ప్రత్యేకం:** పురాణాల ప్రకారం అష్ట లక్ష్మిలలో వరలక్ష్మిదేవికి ఓ ప్రత్యేకత ఉందని పండితులు తెలుపుతున్నారు.. మిగిలిన లక్ష్మిపూజలకంటే వరలక్ష్మి పూజ శ్రేష్టమని శాస్త్ర వచనం చెబుతోంది.. శ్రీహరికి ఇష్టమైనది పైగా విష్టు జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చేశ్రావణమాసంలో ఈ వ్రతాన్ని చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయని భక్తుల విశ్వాసం.. సర్వ మంగళ సంప్రాప్తి కోసం సకల అధిష్టాల కోసం నిత్య సుమంగళిగా తాము వర్థిల్లాలని పుణ్యస్త్రీలు ఈ వ్రతం చేయడం ఆనవాయితీ.. దక్షిణ భారతదేశంలో ఈవరలక్ష్మి వ్రతాన్ని వివిధ సంప్రదాయాలలో ఆచరిస్తారు.. ఎవరు ఏ పద్ధతులు పాటించినా శ్రీలక్ష్మిని కొలిచే తీరు మాత్రం అందరిదీ ఒక్కటే.. సకల శుభంకరమైన మంగళదాయకమైన వరలక్ష్మిదేవి పూజ జగదానంద కరమైనదని భక్తుల విశ్వాసం..

## స్వాతంత్ర్యం కోసం పోరాడిన పూర్వుల త్యాగాల పట్ల కృతజ్ఞతగా మెలగాలి

**కర్నూలు విద్య, ఆగష్టు 15, ప్రభాతవార్తః** స్వతంత్ర భారతంలో స్వేచ్ఛావాయువులు పీలుస్తున్న మనందరం పూర్వుల త్యాగాల పట్ల కృతజ్ఞతగా మెలగాల్సిన అవసరం ఉందని రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్ ఆచార్య ఎన్‌టికె నాయక్ అన్నారు. వర్శిటి ప్రాంగణంలో అవుట్‌డోర్ స్టేడియం నందు గురువారం జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని అందించారు. ఎందరో మహానీయులు తమ సర్వస్వాన్ని అర్పించి పోరాడిన త్యాగఫలితమే నేటి మనస్వాతంత్ర్యం కాబట్టి వారిని స్మరించుకోవాల్సిన బాధ్యత దేశ పౌరులుగా మనందరి మీద ఉందన్నారు. ఈరోజు దేశమంతా ఎగురుతున్న జాతీయ జెండా రూపశిల్పి పింగలి వెంకయ్య తెలుగువారు కావడం మనందరికి గర్వకారణమన్నారు. విశ్వవిద్యాలయంలో వసతుల మెరుగుదలకు తమవంతుగా కృషిచేస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో పురోగతి సాధించాల్సిన బాధ్యత ప్రతిఒక్క విద్యార్థిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు కూడ తమ తమ కర్తవ్యాలను సక్రమంగా నిర్వర్తించినపుడు ఎలాంటి లక్ష్యామైన సులభ సాధ్యమవుతుందన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో వర్శిటి రిజిస్ట్రార్ డా.ఎస్ వెంకటేశ్వర్లు, సిడిసి డీన్ ఆచార్య సివి కృష్ణారెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్ నరసింహులు, ఆచార్య పివి సుందరానంద్, ఆచార్య సి విశ్వనాథ్‌రెడ్డి, ఆచార్య ఆర్ భరత్‌కుమార్, వర్శిటి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.వై హరిప్రసాద్‌రెడ్డితో పాటు వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.




## కేశవరెడ్డి స్కూల్‌లో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కర్నూలు విద్య, ఆగష్టు 15, ప్రభాతవార్తః** నగరంలోని అన్ని కేశవరెడ్డి పాఠశాలల్లో మంగళవారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేశవరెడ్డి పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్ కేశవరెడ్డి స్వాతంత్ర్య యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన జాతీయ నాయకుల వేషదారణలు, నృత్య ప్రదర్శనలు, చిరునాటికలు, ఆటలు, పాటలు ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశాయి. ఈసందర్బంగా కేశవరెడ్డి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్ కేశవరెడ్డి మాట్లాడుతూ మనం ఈనాడు అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు కారణం ఎందరో వీరుల తమ మాన ప్రాణాలను త్యాగం చేయడం ద్వారానే లభించిందన్నారు. తెల్లదొరల పాలన నుండి భరతమాతను బానిస సంకెళ్ళ నుంచి విముక్తి గావించి దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన ఎందరో మహావీరులకు ఈసందర్భంగా జోహార్లు తెలిపారు. ఇలాంటి వీరులను ఆదర్శంగా తీసుకొని ప్రజలందరు తమ బాధ్యతలను నిర్వహిస్తు దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.



## చురుగ్గా తుంగభద్ర డ్యాం స్టాప్ లాగ్ గేట్‌కు మరమ్మతు పనులు

**హాలహర్వి, ఆగస్టు15, ప్రభాతవార్త;** తుంగభద్ర డ్యాం 19వ గేటు కొట్టుకుపోవడంతో డ్యాం అధికారులు అన్ని గేట్లు ఎత్తి నీరు దిగువ కాలువలకు విడుదల చేశారు. 19వ గేటు మరమ్మతు పనులు చురుగ్గా సాగుతన్నాయి. గేటు మూసేందుకు తాత్కాలికంగా స్టాప్ లాగ్ గేట్ పనులు చేస్తున్నారు. గురువారం రోజున టీబీ డ్యాంలో ఇన్‌ఫ్లో 36.143 క్యూసెక్కుల నీరు వస్తుందని డ్యాం అధికారులు తెలిపారు. డ్యాం నుంచి ఔట్ ఫ్లో 1,00,245 దిగువ కాలువలకు నీరు విడుదల చేసినట్లు తెలిపారు. డ్యాం సామర్థ్యం 105.33 టీఎంసీలు ఉండగా, ప్రస్తుతం డ్యాంలో 77.808 టీఎంసీల నీరు నిల్వ ఉందని డ్యాం అధికారులు చెప్పారు. 96 గంటల్లో సుమారు 28 టీఎంసీల నీరు దిగువ కాలువలకు విడుదల చేయడం జరిగిందన్నారు. త్వరలో గేట్ మరమ్మతు పనులు పూర్తి చేసి నీటి వృథాను అరికడతామన్నారు.





## కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో వేడుకలు

**: జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్**

**కర్నూలు, ఆగస్ట్ 15, ప్రభాతవార్త :** కర్నూలు రేంజ్ డిఐజి క్యాంపు కార్యాలయంలో కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, జెండా వందనం గావించి తదనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మిఠాయిలు అందచేశారు. ఈ కార్యక్రమంలో డిఐజి మేనేజర్ విజయరాజు, డిఐజి సిసి రత్నప్రకాష్ , ఆర్ ఐ జావేద్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





## లోకాయుక్తలో వేడుకలు

**కర్నూలు, ఆగస్ట్ 15, ప్రభాతవార్త :** 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లోకాయుక్త సంస్థ ఆవరణంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, పతాకావిష్కరణ చేసి, జాతీయ జెండాకు వందనం గావించి... పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన లోకాయుక్త చీఫ్ జస్టిస్ పి.లక్ష్మణ రెడ్డి గారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విన్నర్స్, రన్నర్స్ కు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉప లోకాయుక్త జస్టిస్ శ్రీమతి పి.రజిని, రిజిస్ట్రార్ టి.వెంకటేశ్వర రెడ్డి, సిబ్బంది తదితరులు. పాల్గొన్నారు.



## సమాచార శాఖలో వేడుకలు

**కర్నూలు, ఆగస్ట్ 15, ప్రభాతవార్త :** 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సమాచార పౌర సంబంధాల శాఖ, ఉపసంచాలకులు కె.జయమ్మ, సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవం ప్రాశస్త్యంపై ఉపసంచాలకులు జయమ్మ మాట్లాడారు. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితం మన స్వాతంత్ర్యం అన్నారు. వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి మన వంతు పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ.. వేడుకలు..!

**(మొదటి పేజీ తరువాయి ) :**

1. 16 వేల 347 టీచర్ పోస్టులతో మెగా డిఎస్సీ 2. సామాజిక ఫించన్లు రూ.4 వేలకు పెంపు 3. అన్న క్యాంటీన్ల పునరుద్దరణ 4. నైపుణ్యగణన 5. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఏడాదికి 15 శాతం వృద్ధి సాధన సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం విజన్ ప్లాన్ను రూపొందిస్తోంది. అదే విధంగా 100 రోజులు, ఏడాది, 5 ఏళ్ల లక్ష్యాలతో జిల్లా స్థాయి ప్రణాళికను రూపొందించుకొని వాటి అమలు దిశగా ముందడుగు వేస్తున్నాం.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ :పేదల ముఖంలో చిరునవ్వులు నింపాలన్న ఉద్దేశ్యంతో వృద్ధులు, వితంతవులు తదితర 10 రకాల పింఛన్లను రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచాం. అలాగే వికలాంగుల పింఛను రూ.3 వేల నుండి రూ.6 వేల రూపాయలకు పెంచాం. పూర్తి వైకల్యం ఉన్నవారికి రూ.5 వేల నుండి రూ.15 వేలకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, కిడ్నీ, డయాలసిస్ రోగులకు 5 వేల రూపాయల నుండి 10 వేల రూపాయలకు పెంపు చేశాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జూలై నెలలో రూ.4 వేలతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన పెంచిన మొత్తం రూ.3 వేలను కలిపి మొత్తం రూ.7 వేలు అందించాం. జూలై, ఆగష్టు మాసాల్లో ఒకటవ తేదిన తెల్లవారుజామునే సచివాలయ సిబ్బంది ద్వారా గడప గడపకు వెళ్లి పింఛన్ మొత్తాన్ని అందించాం.

పారిశ్రామిక రంగానికి సంబంధించి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మొదటి స్థానంలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. 2014-19 మధ్య కాలంలో రాష్ట్రంలో పారిశ్రామిక రంగం పరుగులు పెట్టింది. అదే విధంగా రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన పెట్టుబడులను పెద్ద ఎత్తున ఆకర్షించి తద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రానున్న 100 రోజుల్లో స్నేహ పూర్వక విధానాన్ని రూపొందిస్తున్నాం. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వచ్చే 100 రోజుల్లో దేశంలోనే ఉత్తమమైన నూతన ఇండస్ట్రియల్ పాలసీ, ఎంఎస్ఎంఇ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ మరియు ఇండస్ట్రీయల్ క్లస్టర్ పాలసీలను తీసుకొని వచ్చే విధంగా చర్యలు చేపడుతున్నాం. పారిశ్రామిక వాడలో భూముల రేట్లు తగ్గించి, పెట్టుబడులకు ఊతం ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. జిల్లాలో ఓర్వకల్లు ఇండ స్ట్రియల్ హబ్లో పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకుంటున్నాం. కేంద్ర ప్రభుత్వం కూడ ఓర్వకల్ ఇండస్ట్రియల్ జోన్లో మౌలిక సదుపాయాల కల్పనకు 1800 కోట్ల రూపాయలు మంజూరు చేయనుంది. అలాగే గుట్టపాడు క్లస్టర్ అభివృద్ధి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు పై కూడ ప్రత్యేక దృష్టి పెట్టాం. ఓర్వకల్లు ఎయిర్ పోర్టు గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఓర్వకల్ ఎయిర్పోర్ట్లో రన్ వే ఎక్స్టెన్షన్, నైట్ ల్యాండింగ్ తదితర అభివృద్ధి పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విజయవాడ నుండి కర్నూలుకు త్వరలోనే విమాన సర్వీసులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుం టున్నాం.

ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని అమలులోకి తేవడం ద్వారా నిర్మాణ రంగాన్ని పునరుద్దరించి, ఆ రంగం పై ఆధారపడిన కార్మికులందరికీ పెద్ద ఎత్తున ఉపాధి కల్పించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ దృఢ సంకల్పం. ప్రభుత్వం ఇసుక నుండి ఎలాంటి ఆదాయం ఆశించడం లేదు, అక్రమాలు జరుగకుండా వినియోగదారులకు ఇసుకను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యం. స్టాక్ పాయింట్ల నుండి ఇసుక రవాణా చేసే వాహనాల ఛార్జీలను కూడ నియంత్రించి అతి తక్కువ ఛార్జిలకే ఇసుక రవాణా అయ్యే విధంగా, ఇసుక బ్లాక్ మార్కెటింగ్ కాకుండా పటిష్టమైన ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తోంది. జిల్లాలో ప్రస్తుతం గుడికంబాళి స్టాక్ పాయింట్ ద్వారా ఇసుక అందిస్తున్నాం. త్వరలో మరో 5 డీసిల్టేషన్ పాయింట్లు, 3 ఓపెన్ ఇసుక రీచులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

భూ వివాదాలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనుంది. రెవెన్యూ సదస్సుల్లో భూ ఆక్రమణలు, 22 ఏ భూముల అక్రమాలతో పాటు అన్ని రెవిన్యూ సమస్యల పై ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, వాటికి తగిన పరిష్కారాన్ని చూపేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. జిల్లాలో నిరుద్యోగ యువతకు అవసరమైన నైపుణ్యాలు పెంపొందించి, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య గణనను నిర్వహిస్తుంది. జిల్లాలో ఈ ఏడాది స్కిల్ హబ్ల ద్వారా 1200, స్కిల్ కాలేజీల ద్వారా 1200, ఇంజనీరింగ్ కళాశాల ద్వారా 800, మెగా జాబ్ మేళాల ద్వారా 315 మందికి నైపుణ్యం పెంపొందించి, ఉపాధి కల్పించేందుకు లక్ష్యంగా నిర్ణయించుకున్నాం. పరిశ్రమలతో ఉద్యోగార్థులను అనుసంధానం చేయడం ద్వారా యువతకు ఉద్యోగాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం.దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిదాలని రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది. ఆ సంకల్పానికి మనమందరం తోడుగా నిలిచి, కలిసి ప్రయాణం చేద్దాం. రాష్ట్రాన్ని, జిల్లాను అభివృద్ధి పథంలో పయనింప చేద్దామన్నారు....

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

78వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఎడిపై ఇంగ్లీష్ మీడియం స్కూల్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల (బాలికల), కెజిబివి, సిస్టర్ స్టానిస్లస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు చూపరులను ఆకట్టుకునే విధంగా దేశ భక్తి గీతాలు, జానపద గేయాలకు ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం ప్రదర్శన నిర్వహించిన విద్యార్థిని, విద్యార్థులకు మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతులమీదుగా ప్రోత్సాహక బహుమతులను అందజేశారు..

**అభివృద్ధిని ప్రతిబింబిస్తూ స్టాల్స్ ఏర్పాటు**

78వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జిల్లాలోని వివిధ ప్రభుత్వ శృాఖల స్టాల్స్ ఆహుతులను ఆకట్టుకున్నాయి. 1. సమాచార పౌర సంబంధాల శాఖ2. వైద్య మరియు ఆరోగ్య శాఖ 3. సమగ్ర శిక్ష మరియు పాఠశాల విద్యా శాఖ4. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్డిఎ)5. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ - మెప్మా6. జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ7. పౌర సరఫరాల శాఖ8. పశుసంవర్ధక శాఖ9. విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల మరియు. వృయోవృద్ధుల శాఖ10. జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార సంఘం (ఎస్సీ కార్పొరేషన్) 11. గిరిజన సంక్షేమ శాఖ12. జిల్లా వెనుకబడిన తరగతుల సేవ సహకార సంఘం (ఃఅ కార్పొరేషన్)13. మైనారిటీ సంక్షేమ శాఖ14. రెడ్ క్రాస్ సొసైటీ15. ఉద్యాన శాఖ16. అంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు (ఏపిఎంఐపి)వేడుకల చివర్లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా,ఎస్పి జి.బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ బి.నవ్య, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి తదితరులు స్టాల్స్ సందర్శించి వాటిలో ప్రధమ స్థానంలో అంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు (ఏపిఎంఐపి) శాఖ, రెండవ స్థానంలో జిల్లా గ్రామీణ అభివృధి సంస్థ (డిఆర్డిఎ), మూడవ స్థానంలో ఉద్యాన శాఖలను ఎంపిక చేశారు.

**ఆకట్టుకున్న శకటాలు**

78వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలు సాధించిన ప్రగతిని ప్రదర్శించిన శకటాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. శకటాలు ప్రదర్శించిన శాఖలు 1) ఫాల్కన్ వాహనం (పోలీస్ శాఖ) 2) డిఆర్డిఎ 3) హౌసింగ్ 4) వ్యవసాయ శాఖ 5) ఉపాధి హామీ (డ్వామా) 6) జిల్లా వైద్య ఆరోగ్య శాఖ 7) విద్యా శాఖ (సర్వ శిక్ష అభియాన్) 8) సంక్షేమ శాఖ 9) అటవీ శాఖ 10) పౌర సరఫరాల శాఖ 11) అగ్నిమాపక శాఖమొదటి బహుమతి వ్యవసాయ శాఖ, రెండవ బహుమతి విద్యాశాఖ, మూడవ బహుమతి గృహ నిర్మాణ శాఖ శకటాలు కైవసం చేసుకున్నాయి.

## గూడూరులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గూడూరు,ఆగష్టు 15, ప్రభాతవార్త ః గూడూరు మండలంలో గురువారం ఆయా ప్రభుత్వ,ప్రైవేట్ విద్యా సంస్థలు,అన్ని వాణిజ్య బ్యాంకులు,స్వచ్ఛంద సంస్థలు,మదర్సా పాఠశాలల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక గూడూరు నగర పంచాయితీ కార్యాలయంలో చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ వేడుకల సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలల్లో గెలుపొందిన విజేతలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అనంతరం మదర్సా ఎ సిరాజుల్ ఉ లూమ్ ఆధ్వర్యంలో ముస్లీంలతో పాటు అన్ని వర్గాల ప్రజలంతా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీల్లో నగర పంచాయితీ వైస్ చైర్మన్లు అస్లాం భాషా,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనలో నడుద్దాం

**- మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి**



**మిడుతూరు, ఆగష్టు15, ప్రభాతవార్త;** స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనుభావులు తమ ప్రాణాలను పణంగా పెట్టి స్వాతంత్ర్య సమరయోధులుగా మారి మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారని మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రమైన మిడుతూరులోని జెడ్పీ పాఠశాల, మోడల్ పాఠశాల, వ్యవసాయ కార్యాలయం, కిసాన్ అగ్రిమాల్‌లో కాతా రమేష్‌రెడ్డి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణాలు పణంగా పెట్టారని, వారి ఆశయ సాధనలో ప్రతిఒక్కరూ నడవాలన్నారు. అప్పుడే మనకోసం వారు పడిన కష్టానికి సార్థకత ఉంటుందన్నారు. దేశం కోసం ప్రతిఒక్కరూ స్వార్థం వీడి పని చేయాలని, అప్పుడే మనకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌జయ లక్ష్మమ్మ, వైకాపా నాయకులు యరభం సుదర్శనరెడ్డి, టీడీపీ నాయకులు త్వా భగీరథరెడ్డి, తువ్వా అయ్యప్పరెడ్డి, విద్యాకమిటీ చైర్మన్‌లు నాగేశ్వరరెడ్డి, మహ్మద్, ప్రమోదర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, ఇంతియాజ్, శ్రీనివాసులు, చాంద్‌బాషా, అక్బర్, బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరు ఏవోకు ఉత్తమ ప్రశంసా పత్రం అందజేసిన మంత్రి టి.జి భరత్

**కోడుమూరు,ఆగష్టు 15, ప్రభాతవార్త ః** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ పాలనా విధానంలో సేవలను అందించి మన్ననలను పొందిన అధికారులకు ప్రభుత్వం అరుదైన గుర్తింపు లభించడం అభినందనీయం. గురువారం కర్నూలులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంబరాల సందర్భంగా రాష్ట్ర మంత్రి టీ.జీ భరత్,జిల్లా కలెక్టర్ రంజిత్ భాష,జిల్లా ఎస్పీ బిందు మాధవ్ చేతుల మీదుగా కోడుమూరు మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్‌కు ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కోడుమూరు మండలంలో వ్యవసాయం పట్ల రైతులకు అవగాహన కల్పించడంతో పాటు వారి పంటల దిగుబడులను సాధించే దిశగా వారికి తగిన సూచనలు ఇస్తూ వారి మన్ననలను పొందారు. అందుకే రైతులకు అందించిన సేవలను గుర్తించి ప్రభుత్వం నేడు ఉత్తమ వ్యవసాయ అధికారిగా ఎన్నుకోవడం అరుదైన గౌరవం దక్కిందని కోడుమూరు మండలంలోని రైతులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సేవలు రాబోయే రోజులల్లో రైతుల సంక్షేమానికి విశేష సేవలందించి రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

## ఘనంగా పంద్రాగష్టు దినోత్సవ వేడుకలు

**కోడుమూరు,ఆగష్టు 15, ప్రభాతవార్త ః** కోడుమూరు మండలంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ విద్యా సంస్థలు,అన్ని వాణిజ్య సంస్థలు,స్వచ్ఛంద సంస్థల కార్యాలయాలల్లో,సిపిఐ,సిపిఎం పార్టీల కార్యాలయాలల్లో జాతీయ పతాకాలను ఎగుర వేసి దేశభక్తిని చాటుకున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ఆయా పాఠశాలల్లో,స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. పట్టణంలోని స్థానిక మేజర్ గ్రామ పంచాయితీ,పోలీస్ స్టేషన్,ఎంపిడివో,జిల్లా పరిషత్ బాలుర,బాలికల ఉన్నత పాఠశాలల్లో,శ్రీనాగార్జున,శ్రీతాగూర్,ధీక్షా పాఠశాల,ఉర్దూ పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల,వివేకానంద డిగ్రీ కళాశాల,కెపిఎన్ఆర్ జూనియర్ కళాశాలల్లో మువ్వెన్నెల పతాకాలను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ ఆవశ్యకతను గురించి వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద డిగ్రీ కళాశాల డైరెక్టర్స్ గోట్ల శేఖర్,రవి కాశన్న,ప్రిన్సిపాల్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్యాపిలి ఆర్ఐకు ఉత్తమ పురస్కార అవార్డు

**ప్యాపిలి ఆగష్టు15(ప్రభాతవార్త):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పుర్కరించుకుని ప్యాపిలి ఆర్ఐ సుధాకర్‌రెడ్డికి నంద్యాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఉత్తమ పురస్కార అవార్డు ప్రశంసపత్రాన్ని రాష్ట్ర రోడ్డు భవనాలశాఖ మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డిఅందించారు. అదే విధంగా ఈవోఆర్డీ బాలక్రిష్ణుడు ఉత్తమ పురస్కారం అవార్డును మంత్రి చేతుల మీదుగా అందుకున్నారు. ప్యాపిలి మండలానికి చెందిన ఉద్యోగులు ఉత్తమ సేవా అవార్డులను అందుకోవడంపై మండల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తు న్నారు. ఉత్తమ అవార్డును అందుకోవడం ఆనందంగా ఉందని, అవార్డు మరింత బాధ్యతలను పెంచిందని అవార్డు గ్రహీతలు ఆర్ సుధాకర్‌రెడ్డి, ఈవోఆర్డీ బాలక్రిష్ణుడు తెలిపారు.

## స్వాతంత్ర వేడుకలను జరపుకోవడం దేశానికే గౌరవం

**ఆత్మకూరు, ఆగష్టు15,ప్రభాతవార్త:** దేశంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పండుగలగా జరుపుకోవడం దేశానికే గౌరవమని ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్‌లు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశం కోసం అమరులైన మహనుబావుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్లులు అర్పించారు. అనంతరం పెద్ద బజారు సమీపంలోని మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ముందుగా దేశ భక్తి పాటలతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరణ చేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ఎంతో మంది ప్రాణాలర్పించి దేశ భవిష్యత్‌కు బాటలు వేశారని వివరించారు. నేటి యువతరం దేశాని ఆదర్శంగా తీసుకోని నేటి పౌరులే రేపటి ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసే విదంగా ముందుకు వెళ్లాలని కోనియడారు.

**మదరసా మదీన తుల్‌ఉలుం అరబిక్ కళాశాలలో పంద్రాగష్టు వేడుకలు...** పట్టణంలోని మదరసా మదీన తుల్ ఉలుం అరబిక్ కళాశాలలో ఘనంగా 78వ పంద్రాగష్టు వేడుకలను నిర్వహించుకోవడం జరిగిందని మదరసా అధ్యక్షులు ఎంఎ రషీద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా దేశ భక్తిని చాటుకునే విదంగా ప్రతి ఒక్కరు దేశ కోసం పోరాటం చేసి భవిష్యత్‌లో మరింత బాటలు వేసే విదంగా నేటి యువతరం ముందుకు రావాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మదరసా కమిటి ఉపాధ్యాక్షులు అబ్దుల్ వాహబ్, సెక్రటరి వలి, హెచ్‌ఎం మౌళాన ముర్తుజా, కమిటి మెంబర్లు సోఫిసా, ఎన్టి హఫీజ్ సాహెబ్, కలిముల్లా, మజీద్‌జాకీర్ హుసేన్, తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులకు నగదు బహుమతి

**తుగ్గలి,ఆగష్టు 15,ప్రభాతవార్త :** మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పంద్రాగష్టు వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా జాతీయ జెండాను ఎగురవేసి 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. గత ఏడాది 10వ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదును బహుమతిగా ఆ పాఠశాల మాజీ విద్యాకమిటీ చైర్మన్ గుంత రఘు 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అందచేశారు. ముందుగా వారు మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న పరాయి పాలకులు వేసిన సంకెళ్లలో మునిగిపోయిన భారత మాత తన బానిస సంకెళ్లను తెంచుకున్న రోజని అన్నారు. ఎందరో ప్రియ పుత్రులు తమ మాతృభూమి కోసం చేసిన ప్రాణత్యాగాలు ఫలించిన రోజని అన్నారు. అనంతరం గత ఏడాది పదిలో అనిత అనే విద్యార్థి 524మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచి మొదటి బహుమతి రూ.2500లు,482మార్కులతో జి చరిత అనే విద్యార్థి స్కూల్ సెకెండ్‌గా నిలిచి రూ.1500లు,459మార్కులతో అభిషేక్ రూ.1000లు అందుకున్నారు. ఈ బహుమతులను ప్రస్తుత విద్యాకమిటీ చైర్మన్ రవి,సర్పంచ్ ఓబులేసు,సీనియర్ టిడిపి నాయకుడు బాలన్న,ఆ పాఠశాల హెడ్మాస్టర్ ఉపేంద్రతో పాటు మరింతమంది ఉపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు అందచేశారు. గత రెండేళ్లుగా పది పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు తమవంతు ప్రోత్సాహం అందిస్తున్నామని మాజీ విద్యాకమిటీ చైర్మన్ గుంత రఘు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,టిడిపి నాయకులు,బిసి సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ,అంజి,ఓబులేసు,అసిస్టెంట్ పులికొండ,జనసేన నాయకుడు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**దేవనకొండ,ఆగస్టు 15,ప్రభాతవార్త**

మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామానికి చెందిన ఉప్పర మధుసూదన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం జరిగింది. తోటి మిత్రుడు మృతిచెందడంతో తెర్నేకల్ జడ్పి హైస్కూల్ 1998-99బ్యాచ్‌కు చెందిన తోటి మిత్రులు ఆ కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందచేశారు. రూ.లక్ష ఇద్దరు కూతుర్ల పేరు మీద డిపాజిట్ చేస్తున్నట్లు తెలియజేశారు. ఆ కుటుంబానికి ఎల్లప్పుడు కూడా అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వీటి ఈరన్న, పురుషోత్తం,వెంకటేష్,మోహన్,నాగరాజు,లోకేశ్వరయ్య,లక్ష్మీనారాయణ,లోకేష్,కోటిరెడ్డి,రామాంజనేయులు,రాజు,నాగన్న పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**కొత్తపల్లి, ఆగష్టు 15, ప్రభాతవార్తః** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల, ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత స్వ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీడీఓ కార్యాలయంలో ఏపీడీఓ మేరీ, ఎంపీపీ కుసుమలత, జడ్పీటిసి సోమల సుధాకర్‌రెడ్డిలు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఉమారాణి, వెలుగు కార్యాలయంలో ఏపీఎం పుల్లయ్య, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యులు దీప నాగవేణి, మహమ్మద్ బేగ్, పశువైద్యకార్యాలయంలో వైద్యాధికారి భువనేశ్వరి, జడ్పీహెచ్‌ఎస్‌లో హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్‌ఐ బాబా ఫకృద్దీన్‌లు మువ్వవెన్నల జెండాను ఎగురవేశారు. అదేవిధంగా కెజిబివిలో, ఎమ్మార్ స కార్యాలయం వద్ద ఎమ్మార్సీ సిబ్బంది మూడు రంగుల జెండా ఎగురవేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని రాజ రాజేశ్వరీ హైస్కూల్ నందు కరసా స్డెంట్ వాసుదేవరెడ్డి అధ్వర య్యంలో జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిపారు. విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు, స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్ర నాటకాలు, విద్యార్థులతో ర్యాలీ వేడుకలు చేసుకున్నారు. మండలంలోని అన్ని సచివాలయాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. అనంతరం జడ్పీటిసి సుధాకర్‌రెడ్డి ఎంపీపీ కుసుమలత మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర యోధుల త్యాగఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య భారతం అన్నారు. ప్రతిఒక్కరు వారి అడుగుజాడల్లో నడవాలన్నారు.

## మహానుభావుల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర్యం..

**తుగ్గలి,ఆగష్టు 15,ప్రభాతవార్త :** ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని స్థానిక టిడిపి నాయకుడు,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర అన్నారు. గురువారం మండల కేంద్రమైన తుగ్గలిలోని హైస్కూల్,కస్తూరిబా పాఠశాలలో జరిగిన పంద్రాగష్టు వేడుకల్లో హైస్కూల్ ఇంచార్జ్ హెచ్‌ఎం బాబురావుతో సుధాకర్‌గౌడ్,సంధ్యానాయక్‌లతో కలిసి,కస్తూరిబా పాఠశాల ఎస్ఓ షాహిన్‌తో పాటు వారి ఉపాధ్యాయ బృందంతో కలిసి స్థానిక టిడిపి నాయకుడు,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,మాజీ జడ్‌పిటిసి సభ్యురాలు వరలక్ష్మి,సర్పంచ్ రవి,ఎంపిటిసి రాజు,ఆ పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ రంగస్వామిలతో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. విద్యార్థులకు 78వ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తుగ్గలి నాగేంద్ర విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం మనం ఈనాడు అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని అన్నారు. కావున విద్యార్థులు మహానుభావుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారు చూపిన మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు,పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న సిఐకి ఘన సన్మానం

**ఆదోని,ఆగష్టు 15,ప్రభాతవార్త :** ఆదోని నుండి కర్నూలుకు బదిలీపై వెళ్తున్న సిఐ విజయలక్ష్మిని డిఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు మల్లికార్జున,జిల్లాఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్‌లు ఘనంగా సన్మానించారు. ప్రజల మద్యన నిలిచి ప్రతిఒక్కరికి సహాయం చేసిన వ్యక్తి సిఐ విజయలక్ష్మి అని ఆమె భవిష్యత్తులో ఇంకా మంచి ఉన్నత స్థానంలో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ నాయకులు వినిల్,రఘు,వీరేష్,రంగముని,భీమిరెడ్డి,మల్లికార్జున,అర్జున్,నవీన్,రాజేష్ తదితరులున్నారు.

## మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**హొళగుంద,ఆగష్టు 15,ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పలు శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ సుభాషిణి,ఎంపిపి తంబాకు నూర్జహాన్,తహశీల్దార్ కార్యాలయంలో మండల మేజిస్ట్రేట్ ప్రసాద్‌రాజు,ఆర్ఐ దినోజ్ రాజశేఖర్,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ ఆనంద్ లోకదళ్,ఏఈఓ విరుపాక్షిలు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చలవాది రంగమ్మ,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,సర్పంచ్ తనయుడు పంపాపతి,వార్డుమెంబర్లు చిన్నమల్లయ్య,మంగలి ముత్తమ్మ భర్త రవికాంత్,ఎంపిటిసి తనయుడు షేక్షావలి జాతీయ జెండావిష్కరణ చేసి పంచాయతీ సిబ్బందికి శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. సచివాలయం-4నందు సచివాలయ సిబ్బంది,తెదేపా సీనియర్ నాయకులు,ఆలూరు మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ పంపాపతి,దిడ్డి వెంకటేష్,సూరప్పలు జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రైవేటు పాఠశాలలు నేతాజీ పబ్లిక్ స్కూల్,రాయల్ రిఫా ఇం.మీ,సిద్దార్థ ఇం.మీ,విస్డం ఇం.మీ,రేవా ఇం.మీ,బాపూజీ పబ్లిక్ స్కూళ్లలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## తెర్నేకల్ తిరుగుబాటును పాఠ్యాంశాలలో చేర్చాలి

**దేవనకొండ,ఆగస్టు 15,ప్రభాతవార్త**

తెర్నేకల్ తిరుగుబాటును పాఠ్యాంశాలలో చేర్చాలని ముత్తుకూరు గౌడప్ప సంఘం,కర్నూలు డెవలప్‌మెంట్ ఫోరం,బిసి సంఘాలు,తెర్నేకల్ గ్రామ ప్రజలు డిమాండ్ చేశాయి. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తిరుగుబాటు జరిగిన తెర్నేకల్‌లో గౌడప్పకు సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్‌తో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడప్ప సంఘం అధ్యక్షుడు సత్యన్న మాట్లాడుతూ సిపాయిల తిరుగుబాటు కంటే 50ఏళ్ల ముందరే తెర్నేకల్‌లో ముత్తుకూరు గౌడప్ప నాయకత్వంలో రైతు సాయుధ తిరుగుబాటు జరిగిందని,ఈ తిరుగుబాటులో వందలాది మంది రైతులు మృతిచెందారని అన్నారు. బ్రిటీష్ వారు వచ్చిన తొలినాళ్లలోనే ఈ తిరుగుబాటు జరిగినట్లుగా చరిత్ర చెబుతుందని,ఈ చరిత్ర మరుగున పడిపోయిందని అన్నారు. 1801లో జరిగిన ఈ తిరుగుబాటు ఆనవాళ్లు ఇంకా ఆ గ్రామంలో అలాగే సజీవంగా ఉన్నాయని,ఆ తిరుగుబాటుకు సజీవ సాక్షాలుగా ఉన్నాయని చెప్పారు. అందుకే ఈ తిరుగుబాటును బావితరాలు మరిచిపోకుండ తెర్నేకల్ తిరుగుబాటును ఒక పాఠ్యాంశంగా చేరిస్తే భావితరాలు తెర్నేకల్ సాయుధ పోరాటాన్ని గుర్తుంచుకుంటారని,గౌడప్ప పోరాట స్ఫూర్తిని పొందుతారని వారన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డెవలప్‌మెంట్ ఫోరం మోహన్ కుమార్,రైతు స్వరాజ్య వేదిక శేఖర్,బిసి సంఘం నాయకులు కె సుంకన్న,చంద్రశేఖర్‌రాజు,ఎంపిటిసి నామాల శ్రీనివాసులు,గ్రామ ఉప సర్పంచ్ సులోచనమ్మ,మాజీ ఎంపిటిసి కురువ వీరన్న,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విధ్యార్థుల ఇబ్బందులు

**- విధ్యార్థులు మండే ఎండలోనే రెండు గంటలు**



**మంత్రాలయం,ఆగష్టు 15,ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో గురువారం జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత స్వ వేడుకల్లో విద్యార్థులు తీవ్రమైన ఎండను భరించలేక ఇబ్బందులు పడ్డారు.విద్యార్థుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి స్న ఉపాధ్యాయులు తీవ్ర నిర్లక్ష్యం వహించారు.తద్వారా ఎండను భరించలేక విద్యార్థులు మౌనంగానే తమ బాధను తట్టుకున్నారు.ఈ సంఘటన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది.వివరాల మేరకు మనదేశ స్వాతంత్ర్య దినోత స్వ వేడుకలను అంగరంగా ఘనంగా నిర్వహించాలనే సదుద్దేశంతో పంచాయతీ నుండి ప్రత్యేక నిధులను వాడుకోవచ్చని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.మైనర్ పంచాయతీలకు రూ.10,000,మేజర్ పంచాయతీలకు రూ.25,000 వాడుకోవచ్చని ఆదేశించింది.అయితే పాఠశాల హెచ్ఎం,ఉపాధ్యాయుల నిర్లక్ష్ యం కారణంగా విద్యార్థులకు కనీసం షామియానాలు వేసి నీడ కల్పించలేకపోయారు.సుమారు 600 మంది విద్యార్థులు ఈ తీవ్రమైన ఎండను తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ప్రభుత్వ నిధులను వాడుకోవడానికి కూడా ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహించినట్లు స్పష్టంగా అర్థమవుతోంది.అయితే ఉపాధ్యాయులు మాత్రం నీడ కల్పించుకొని గంటలతరబడి తమ ఉపాన్యాసాలను ఇచ్చారు.ఉపాన్యాసాలు విన్న విద్యార్థులు మాత్రం మండేఎండలోనే కాలం వెల్లదీశారు.విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయులు ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేశారు.ఈ ఎండలకు విద్యార్థులు అనారోగ్యాలకు గురైతే బాధ్యత ఎవరు వహిస్తారంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఏదిఏమైనా విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల చూపిన నిర్లక్ష్యం చాలా దారుణమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు.

## వాడవాడలా రెపరెపలాడిన మువ్వెన్నల జెండా

**ఆదోని రూరల్,ఆగష్టు 15,ప్రభాతవార్త**

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వాడవాడలా మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది,గౌరవ మండల అధ్యక్షులు వారి ఆద్వర్యంలో జెండావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఎన్ఆర్ఈజిఎస్ కార్యాలయంలో ఏపిడి లోకేశ్వర్ ఆద్వర్యంలో జెండావిష్కరణ కార్యక్రమం జరిగింది. అలాగే మండలంలో వాడవాడల మువ్వెన్నల జెండా రెపరెపలాడింది.

**మిల్టన్ స్కూల్ నందు :** పట్టణంలో ప్రముఖ విద్యాసంస్థలలో ఒకటైన మిల్టన్ ఉన్నత పాఠశాల నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల హెచ్ఎం నాగరాజు ప్రారంభించారు. మున్సిపల్ పాఠశాల రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు మోహన్‌రావు,అబ్దుల్ గఫూర్,గోపాలకృష్ణలు ముఖ్యఅతిథులుగా వేడుకలకు హాజరై జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రమేష్‌బాబు,వైస్ ప్రిన్సిపల్ రంగస్వామి,ఇంచార్జ సుశీల,లావణ్య,జయసింహ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పత్తికొండ,ఆగష్టు 15,ప్రభాతవార్త**

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం మండలంలో ఘనంగా జరిగాయి. జె అగ్రహారం గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంపిపి పాఠశాల నందు జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా స్పిక్ అండ్ గ్రీన్‌స్టార్ ఫర్టిలైజర్ కంపెనీ ఆద్వర్యంలో స్కూల్ విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్స్,నోట్‌బుక్స్ అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పిక్ ఎగ్జిక్యుటివ్ ఎం సురేష్‌బాబు,జెఎండిఓ శివకృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మంత్రాలయం,ఆగసస్టు 15,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత స్వ వేడుకలు ఘనంగా జరిగాయి.మంత్రాలయంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు.అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలు,బ్యాంకులు,పోలీస్ స్టేషన్‌లు తదితర కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు.మండల పరిధిలోని మాధవరం,రాంపురం,కాచాపురం,రచ్చుమర్రి,మాలపల్లి,సుంకేశ్వరి,సింగరాజనహళ్ళి,వగరూరు,వి.తిమ్మాపురం,బూదూరు,సూగూరు,చిలకలడోణ,కల్లుదేవకుంట,చెట్నహళ్ళి తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో ఉపాధ్యాయులు జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించేకున్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఛైర్మెన్ మద్రి నరసింహులు నాయకులు వరదరాజులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భాధ్యత మరింత పెరిగింది..!

**- సబ్‌జైలు సూపరింటెండెంట్ చంద్రమోహన్**

**పత్తికొండ,ఆగష్టు 15,ప్రభాతవార్త :** 78వ స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా మెడల్ రావడంతో తనపై భాధ్యత మరింత పెరిగిందని సబ్ జైలు సూపరింటెండెంట్ చంద్రమోహన్ అనా న్నరు. గురువారం ఆగష్టు 15 సందర్భంగా మంగళగిరిలో జైలు శాఖ ఐజి శ్రీనివాసులు చేతుల మీదుగా పత్తికొండ సబ్ జైలు సూపరింటెండెంట్ చంద్రమోహన్ మెడల్‌ను అందుకున్నారు. జైలులో తన సేవలు గుర్తించి ప్రభుత్వ అధికారులు తనకు మెడల్ అందించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జైలు శాఖ సిబ్బంది రాజశేఖర్,దస్తగిరి,సుధాకర్,సిరాజ్‌లు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.

## హొళగుంద ఎస్ఐగా ఎస్ బాలనరసింహుడు

**హొళగుంద,ఆగష్టు 15,ప్రభాతవార్త**

హొళగుంద ఎస్ఐగా ఎస్ బాలనరసింహుడు గురువారం భాద్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పెద్దన్న నాయుడు బదిలీపై కర్నూలుకు వెళ్లడంతో ఆయన స్థానంలో ఎస్ బాలనరసింహుడు ఎస్ఐగా భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ మద్యం,మట్కా,అక్రమ ఇసుక తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ప్రజలు అన్నదమ్ముల వలె కలసిమెలసి ఉండి ప్రశాంత జీవనం గడపాలన్నారు. అలాగే పిల్లలను బాగా చదివించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ పెద్దన్న,షేక్షావలి,చంద్రశేఖర్,వెంకటేష్,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

**నంద్యాల టెక్కె, 15 ఆగష్టు, ప్రభాతవార్త:** నంద్యాల మండల ప్రజాపరిషత్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం 78వ స్వాతంత్ర ్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ శెట్టి ప్రభాకర్ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చారని, వారి త్యాగఫలాలే నేడు మనము అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలని అన్నారు. వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుద్ధ ్య కార్మికురాలిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ ఏఓ షాన్, ఎంఈఓ బ్రహ్మం నాయక్, పంచాయతీరాజ్ శాఖ ఏఈ జి.శివశంకర్, ఉపాధిహామీ పథకం ఏపీఓ శ్రీకళారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య యోధుడు కుటుంబ సభ్యులకు ఘన సన్మానం

**పెద్దకడుబూరు,ఆగష్టు 15,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన స్వాతంత్ర్య ఉద్యమ నేత కీ,శే అయ్యప్పరెడ్డి వెంకటరెడ్డి కుటుంబ సభ్యులను గురువారం జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గ్రామ పెద్దలు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి,గ్రామ సర్పంచ్ రామాంజనేయులు అయ్యప్పరెడ్డి వెంకటరెడ్డి వారసుడు ఆయన మనవడు వెంకటరెడ్డిని శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య పోరాట యోధుడు మనవడు వెంకటరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య వేడుకల్లో తనకు దక్కిన గౌరవం మరువలేనిదని తమ తాత పేరు తనకు పెట్టారని నేడు సచివాలయం లైబ్రరీ హైస్కూల్ వేడుకల నందు గ్రామ నాయకులు,సచివాలయ సిబ్బంది హైస్కూల్ ఉపాధ్యాయులు నాపై చూపిన గౌరవానికి వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. వేడుకల్లో విద్యార్థులకు అందించే బహుమతులపై తాతగారి ఫోటో ముద్రించి విద్యార్థులకు అందించడం మరియు తాత ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టడం అభినందనీయమన్నారు. రాబోవు రోజుల్లో కూడా తాత ఆశయ సాధనాలను ముందుకు తీసుకెళ్దామన్నారు. ఆయన పేరు మీద విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడతామన్నారు.

# 2047 నాటికి సంపూర్ణ అభివృద్ధి దేశంగా మార్చుదాం...

**నందవరం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మన భారత దేశాన్ని 2047 నాటికి ప్రపంచ దేశాల కన్నా సంపూర్ణ అభివృద్ధి దేశంగా మార్చుదామని నందవరం మండల తహశీల్దార్ కె శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక రెవిన్యూ కార్యాలయం నందు మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి త్రివర్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం అనేది మనల్ని మన చరిత్రతో అనుసంధానించే ఒక అందమైన సందర్భం. మనం పీల్చే స్వేచ్ఛ వాయువుల వెనుక ఎంతో మంది ప్రాణదానం ఉంది. అన్ని దేశాల కంటే మనదేశం అభివృద్ధిలో చాల ముందడుగు ఉండేదని దానిని చూసి ఓర్వలేక కొందరు వ్యాపార నిమిత్తమై వచ్చి సుమారు 300 సంవత్సరాలు బానిస దేశంగా మార్చారన్నారు. మన దేశ సంపదను దోచేసిన బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ఎంతో మంది భరతమాత బిడ్డలు తమ ఆయువును త్యాగం చేసి భరతమాతకు స్వేచ్ఛను అందించారన్నారు. మన స్వాతంత్ర్య దినోత్సవాన్ని చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించారు. ఏదేశం స్వాతంత్ర్యాన్ని పొందెందుకు మన భరతమాత పడినంత వేదనను పడలేదు. ప్రతి ఏడాది ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకున్న ప్రతిసారి ఆ త్యాగధనులను అందరం ఒకసారి గుర్తించుకోవాల్సిందే అన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లోను, కళాశాలల్లో, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవం జరుపు కోవడం అనవాయితీ అన్నారు. కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ వహాబ్, ఆర్ఐ జెర్మియా, ఏఎస్ఐ ఆనంద్, పోలీసులు సోమశేఖర్, మల్లిఖార్జున, మల్లిఖార్జున గౌడ్, సెమివుల్లా, గ్రామ సర్వేర్లు, విఆర్వోలు, జూనియర్ అసిస్టెంట్, విఏఏలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ చింతలాముని నల్లారెడ్డి స్వామి వారి వేడుకలు

**గోనెగండ్ల ఆగస్టు 15 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలో వెలసిన శ్రీశ్రీ చింతలాముని నల్లారెడ్డి స్వాముల వారి చిన్న దశిమి వేడుకలు గురువారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. చిన్నదశిమి సందర్భంగా తెలవారుజామున స్వామివారి పల్లకిసేవ ఊరేగింపుగా స్వామి వారి గురవు శ్రీశ్రీ ఓబులేష్ స్వామి గుడి దగ్గరకు వెళ్లడం జరిగింది. స్వామి మూల విరాట్‌కు తుంగభద్ర జలాభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని ప్రత్యేక పూలతో అలంకరించారు. 6 గంటలకు ఆకుపూజ, 7 గంటలకు నైవేద్యం, 8 గంటలకు మహామంగళహారతి, 8.30లకు స్వామివారికి ఉయ్యాలసేవ, 9 గంటలకు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామి వారి వేడుకలు సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాల్లో పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు. చుట్టు పక్కల గ్రామాలనుంచే గాక కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని, రాయచూర్, గద్వాల ప్రాంతాలనుంచి భక్తులు పూజా కార్యక్రమాలకు హాజరయ్యారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. పూజా కార్యక్రమ వేడుకలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## విశిష్ట సేవలకు ఉత్తమ పురస్కారం..

**కోసిగి, ఆగస్టు 15, ప్రభాతవార్త :** విద్యా శాఖలో విశిష్ట సేవలను అందించిన కౌతాళం మండల విద్యాధికారిణి-2 శోభారాణికు ఉత్తమ పురస్కారం లభించింది.. దీంతో గురువారం కర్నూలులో జరిగిన 78వ స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టిజి.భరత్, కర్నూలు జిల్లా కలెక్టర్‌రంజిత్‌బాష చేతుల మీదుగా ఉత్తమ పురస్కర అవార్డును శోభారాణి అందుకున్నారు..గత ఎన్నో ఏళ్లుగా కోసిగి మండలంలోవివిధ పాఠశాలల్లో విధులు సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ఇటీవల కాలంలోనే మండల విద్యాధికారిణి-2గా కౌతాళం మండలానికివెళ్లి అక్కడ కూడా విద్యాశాఖలో ఎనలేని సేవలను అందించడంతో పాటు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ జిల్లా విద్యాధికారుల మెప్పును పొందారు..ముఖ్యంగా అక్షరాస్యతలో అత్యంత వెనుకబడిన కోసిగి, కౌతాళం మండలాలలోవిద్యాభివృద్ధికి కృషి చేయడంతో పాటు పిల్లలను బడిబాట పట్టించడంలో విశేష సేవలను అందించడం జరిగింది.. దీంతో ఈ రెండుమండలాలకు మంచిపేరును తీసుకురావడంతో ఈమె పనితనాన్ని గుర్తించిన జిల్లా అధికారులు ఉత్తమ పురస్కర అవార్డుకు ఎంపిక చేసారు..ఈ మేరకు జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవపు వేడుకల్లో శోభారాణి ఉత్తమ అవార్డును అందుకున్నారు..కలెక్టర్, రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా అవార్డును అందుకున్న శోభారాణికి కోసిగి, కౌతాళం ఉపాధ్యాయ బృందం, ఆయా గ్రామాల ప్రజలు, సిబ్బంది, తదితరులు హర్షం వ్యక్తం చేసారు..

## ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గోనెగండ్ల ఆగస్టు 15 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఆయా శాఖల అధికారలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీపీ టి.నసురుద్దీన్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, నాగేష్, తహశీల్దార్ కార్యాలయం ఎదుట తహశీల్దార్ కుమార్‌స్వామి, ఏవో కార్యలయం ఎదుగ ఏవో హేమలత, పోలీస్‌స్టేషన్ నందు ఏఎస్ఐలు వెంకటేశ్వర్లు, తిమ్మారెడ్డి, హెచ్ కైరవాడి పశువైద్యశాలలో మహమ్మద్‌అలీ, ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర వైద్యులు, కార్తిక్, ఫార్మసిస్ట్ జగదీష్, హనుమంతు, గోనెగండ్ల మేజర్ పంచాయతీ కార్యాలయం దగ్గర గ్రామ సర్పంచి పి.హైమావతి, అడ్వకేట్ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి సతీష్, ఎల్లెల్సీ కార్యాలయం నందు ఏఈ ఉదయ్‌భాస్కర్, విద్యుత్ సబ్‌స్టేషన్ నందు ఏఈ సుధాకర్, ప్రభుత్వ పాఠశాలో ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, శ్రీరామ స్కూల్ నందు సుబ్రహ్మణేశ్వరరావు, ఏపీ మోడల్ స్కూల్ నందు ప్రిన్సిపాల్ షాహిన పర్వీన్, స్కూల్ ఛైర్మన్ గౌస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా తహశీల్దార్ కుమార్‌స్వామి, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఏఎస్ఐలు వెంకటేశ్వర్లు, తిమ్మారెడ్డి మాట్లాడుతూ భారతీయ స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యనాయుడు, బేతాళ బడేసాబ్, రామాంజినేయులు, టౌన్ అధ్యక్షుడు టి.రమేష్‌నాయుడు, వెంకటేశ్వర్లు, భారతం రహంతుల్లా, డా.మిన్నల్లా, గానిగ బాషా, మాలిక్, మాజీ సర్పంచ్ రంగముని, దరగల మాబు, బాబుల్, ఏపీవో మహమ్మద్‌బాషా, మండల యూత్ అధ్యక్షుడు టి.బందెనవాజ్, అధికారులు, నాయకులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ డిప్యూటీ తహశీల్దార్‌గా నాగన్నకు ప్రశంసా ప్రతం

**జూపాడుబంగ్లా, ఆగస్టు 13 ప్రభాతవార్త :** ఉద్యోగ బాధ్యతలలో ఉత్తమ సేవలుగాను జూపాడుబంగ్లా మండల డిప్యూటీ తహశీల్దార్ నాగన్న ఉత్తమ అధికారిగా ప్రశంసా ప్రతం అందుకున్నారు. 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, కలెక్టర్ రాజకుమారిల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. డిప్యూటీ తహశీల్దార్ నాగన్న ప్రశంసా పత్రం అందుకోవడం పట్ల తహశీల్దార్ చంద్రశేఖర్‌నాయక్, కార్యాల సిబ్బందితోపాటు మండలంలోని ప్రజా ప్రతినిధులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మది నిండా మువ్వన్నెల జెండా..

**కోసిగి, ఆగస్టు 15, ప్రభాతవార్త :** వాడవాడల 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి..అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పోలీసు స్టేషన్, పంచాయతీ కార్యాలయంలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.. అన్ని చోట్లా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి.. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు.. కోసిగిలోని మండల పరిషత్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయం, బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, మోడల్‌స్కూల్ తదితర వాటిల్లో నిర్వహించిన వేడుకలను ఆయా నాయకులు పాల్గొని ఘనంగా జరుపుకున్నారు.. ఈ సందర్భంగా నాయకులు, అధికారులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం జాతి యావత్తు ఏకతాటిపై నిలిచి సాగించిన సమర స్ఫూర్తితో, ఇంకా మరి ఎందరో త్యాగధనుల పుణ్యమే నేటి ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు కారణమని, వారు చూపిన బాటలోనే అందరూ నడవాలని, అహింసే ఆయుధంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుని ప్రతి ఒక్కరూ దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు..ముఖ్యంగా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదల ముంగిట చేరేలా ప్రతి ఉద్యోగి కృషి చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

## త్యాగధనుల త్యాగఫలం స్వాతంత్ర్యం

**జూపాడుబంగ్లా, ఆగస్టు 15, ప్రభాతవార్త**

ఎందరో త్యాగధనుల త్యాగఫలం నేటి గణతంత్ర స్వాతంత్రదినోత్సవ వేడుకలు, ఈ రోజు మనం స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటున్నాం అంటే ఎంతోమంది బలిదానాల ఫలితం ఈ స్వతంత్ర భారత దేశమని తహశీల్థార్ చంద్రశేఖర్‌నాయక్ అన్నారు. 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి సువర్ణమ్మ, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, ప్రాదజమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి గంగాధర్, పశువైద్యశాలలో ఎడిఎ రామాంజనేయ నాయక్ , పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ లక్ష్మినారాయణ, ఎపి రెసిడెన్షియల్ కళాశాలలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, ఎస్‌సి బాలికల హాస్టల్‌లో వార్డెన్ ఉమాదేవిలు జెండాను ఎగురవేశారు. అదే విధంగా కస్తూరిబా పాఠశాలలో ఎస్ఓ యశోధ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ మద్దిలేటి, 80 బన్నూరు సొసైటీలో సిఈఓ చంద్రశేఖరగౌడు, వెలుగు కార్యాలయంలో ఎపిఎం అంబమ్మ, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ రమేష్‌లు జెండాను ఆవిష్కరించారు. ఆయా గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో హెచ్‌ఎంలు, గ్రామపంచాయితీ కార్యాలయాలల్లో సర్పంచులు మువ్వెన్నెల జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నూర్జాహాన్, ఆర్ఐ శ్రీరంగారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మద్దమ్మ, పిఆర్ ఏఈ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## కోవెలకుంట్ల యంపిడిఓ సయ్యద్ ఉన్నీసాకు అవార్డు

**కోవెలకుంట్ల , అగస్టు 15, ప్రభాతవార్త**



నంద్యాల జిల్లా మ ండలఅబివృద్ధి అదికారుల్లో కోవెలకుంట్ల యంపిడిఓ సయ్యద్‌ఉన్నీసా మేటిగా నిలిచి ఉత్తమ యంపిడిఓ అవార్డునుయ అందుకున్నారు. కోవెలకుంట్ల యంపిడిఓ సయ్యద్ ఉన్నీసా కోవెలకుంట్ల యంపిడిఓగా వచ్చి కొద్ది కాలమే అయిన కూడా విది నిర్వమణలో ఎక్కడ రాజీ లేని కుండా విదులు నిర వ్వహించారు. పార్టిలకు అమె కోవెలకుంట్లకు వచ్చి కొన్నినెలలు అయిన కూడా వైసిపి హయాంలో కూడా పార్టిలకు అతీంగా తలన విదులు తాను నిర్వర్థించడము జరిగింది. దీనితో మండల పరిషత్ తరుపున జిల్లాలో అమెను ఉత్తమ యంపిడిఓగా ఎంపిక చేయడముతో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి నియోజక వర్గంలో పని చేస్తున్నందుకు మంత్రి కూడా సంతోషాన్ని వ్యక్తం చేస్తు వార్డులను అయన చేతుల మీదుగా అందించారు.

## ఘనంగా పంద్రాగస్టు వేడుకులు

**ఎమ్మిగనూరు. ఆగస్టు 15ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు నియోజికవర్గ పరిధిలో మండలలో ఘనంగా పంద్రాగస్టు వేడుకులు ఘనంగా గురువారం అధికారులు, పాలకులు, ప్రజల మధ్య నీర్వహించుకోన్నారు. పట్టణంలోని స్థానిక మాచాని ప్రభుత్వ పాఠశాల నందు ఎమ్మెల్యే జాతీయ జెండా అవిష్కరణలో పాల్గోన్నారు. పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఎన్‌సిసి విద్యార్థు స్వాగత వేడుకలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి జాతియ పితామహులుకు పూలా మాలలు వేసి నీవాళ్లు ఆర్పించి జాతియ జెండాను ఎగరవేశారు. అనంతరం విద్యర్థులు దేశంలోని రాష్ట్రల భాషలు వారి పద్దతులును ప్రత్యేకంగా ప్రదర్శంచి వారు ఎంతో అకట్టుకున్నారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ బాలికల కళశాలలో జాతియ జెండాను ఎగరవేశారు. అలగే ప్రభుత్వ కార్యలయలు మునిసిపల్, తహశీల్దర్, పోలీస్‌స్టేషన్లు, ఎంపిడిఓ, వ్యవసాయ, తదితర ప్రభుత్వ కార్యలయలో ఘనంగా జాతియ జెండా వేడుకులును అధికారులు నిర్వహింరు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కర్నూలు హస్పిటల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** సోషల్ డెమోక్రటిక్ పార్టీ అఫ్ ఇండియా (ఎస్‌డిపిఐ) అజాద్ చౌక్ వద్ద గురువారం స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికిముఖ్య అతిథిగా కిరణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరియు అడ్వకేట్ షేక్ అబ్దుల్ మాలిక్ పాల్గొన్నారు. ఎస్‌డిపిఐ సభ్యులు జహింగీర్ అహ్మద్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా నాయకులు స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను గుర్తుచేసుకుంటూ స్వాతంత్ర్య విశిష్టతపై మాట్లాడారు. ప్రస్తుత బిజెపి ఫాసిస్టు పాలనపై వారు అందోళన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో యువత తప్పనిసరిగా పాత్ర పోషించాలి, బారతదేశం యొక్క మొత్తం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టి అభివృద్ధి వైపు నడిపించాలని అది యువతతోనే సాధ్యమన్నారు. ఎస్‌డిపిఐ ప్రజాస్వామిక విలువలను నిలబెట్టడానికి, న్యాయమైన, సమానమైన సమాజం కోసం పనిచేయడానికి ఎల్లప్పుడు కృషిచేస్తామన్నారు.

## మురిసిన మువ్వెన్నల జెండా..!

**తుగ్గలి, ఆగస్టు 15, ప్రభాతవార్త :** మువ్వెన్నల జెండా మురిసింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, సంస్థలతో పాటు ఊరూర మువ్వెన్నల జెండా రెపరెపలాడింది. మండల కేంద్రమైన పోలీస్‌స్టేషన్ నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎస్ఐ జమీర్ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి పోలీసులు గౌరవ వందనాలు స్వీకరించారు. తహశీల్దార్ కార్యాలయం నందు ఇంచార్జ్ తహశీల్దార్ నాగరాజు, ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, మండల సర్వేయర్ గాదిలింగప్ప, ఎంపిడిఓ కార్యాలయం నందు ఎంపిడిఓ సావిత్రి, ఎంపిపి ఎర్రనాగప్ప, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డిలు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జొన్నగిరిలోని ఉప్పర్లపల్లి సొసైటి కార్యాలయం నందు సిఈఓ గిడ్డయ్య, అసిస్టెంట్ సిఈఓ నాగరాజుతో కలిసి జెండాను ఎగురవేశారు. అలాగే హైస్కూల్‌లో ఆ పాఠశాల హెచ్‌ఎం ఉపేంద్ర ఆధ్వర్యంలో అలాగే బాలుర వసతి గృహం నందు హైస్కూల్ విద్యాకమిటీ ఛైర్మన్ రవి, మాజీ విద్యాకమిటీ ఛైర్మన్ గుంత రఘు, సర్పంచ్ ఓబులేసు, టిడిపి సీనియర్ నాయకుడు బాలన్న, బిసి సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణలు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితమే తెల్లవారిని తరిమి కొట్టిన ఘట్టం మువ్వెన్నల జెండా ఎగిరిన చారిత్రక సందర్భం అఖండ భారతావని మురిసిన అపురూపక్షణం భారత స్వాతంత్ర్య దినోత్సవమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయం నందు విఆర్ఓలు నాగేంద్ర, రెహమాన్, కాశీ రంగస్వామి, వెంకటరాముడుతో పాటు పలువురు విఆర్ఓలు పాల్గొన్నారు. అలాగే ఎంపిడిఓ కార్యాలయం నందు జూనియర్ అసిస్టెంట్ రాంబ్రహ్మం, హైస్కూల్ నందు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్ర అభివృద్ధికి కృషి చేస్తా

**దేవనకొండ, ఆగస్టు 15, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండ ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎంపిపి లక్ష్మీదేవి అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆరోగ్య వైద్య కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు విజయభాస్కర్, కళ్యాణ్, చంద్రశేఖర్‌ల విజ్ఞప్తి మేరకు రోగుల బెడ్లను పరిశీలించారు. రోగుల బెడ్లు పాడైపోయాయని అదేవిధంగా ల్యాబ్ టెక్నీషియన్ గది చిన్నదిగా ఉండడంతో రక్త పరీక్షలు చేయుటకు ఇబ్బందిగా ఉందని వైద్యాధికారులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపిపి జనరల్ ఫండ్ కింద నిధులు కేటాయించి రోగులకు కొత్త బెడ్లు, రక్త పరీక్షల గది విస్తరణకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గౌరీదేవి, ఈఓఆర్‌డి సూర్యనారాయణ, ఎంపిపి భర్త లుముంబా, మండల జడ్‌పిటిసి కిట్టు, హెల్త్ సూపర్‌వైజర్లు రంగస్వామి, హనుమంతమ్మలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఆదోని, ఆగస్టు 15, ప్రభాతవార్త :** 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం పట్టణంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని ఆర్ట్స్ కళాశాలలో సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా దేశానికి మహానుభావులు చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. అనంతరం సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మను శాలువా, పూలమాలతో సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. కళాశాల ఛైర్మన్ విట్టా సతీష్, వైస్ ఛైర్‌పర్సన్ విజయలక్ష్మి, కరస్పాండెంట్ దైవదీనంరెడ్డి, సభ్యులు సనత్ కుమార్, ప్రశాంత్, ప్రిన్సిపల్ మురళీమోహన్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను విజయవంతం చేద్దాం

**హాలహర్వి, ఆగస్టు15, ప్రభాతవార్త;** మండలంలో శుక్రవారం నుంచి జరిగే రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని తహసీల్దార్ నజీమభాను ఆదేశించారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆయా గ్రామల వీఆర్వోలకు రెవెన్యూ సదస్సులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగిందన్నారు. రెవెన్యూ సదస్సుల్లో ఆయా గ్రామాల వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సులు 45 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి, ఆయా గ్రామల వీఆర్వోలు, సర్వేయర్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**హాలహర్వి, ఆగస్టు15, ప్రభాతవార్త;** మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలకేంద్రమైన హాలహర్విలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నెట్టికంటమ్మ, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి, పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ఆస్పత్రిలో వైద్యాధికారి తిమ్మన్న, జిల్లా పరిషత్ పాఠశాలలో సర్పంచ్ మల్లికార్జున, వెలుగు కార్యాలయంలో ఏపీఎం శివయ్య, మండలంలోని ఆయా గ్రామాల్లో సర్పంచులు జెండా ఆవిష్కరణ చేశారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలమే మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. వారి త్యాగాలను గుర్తు చేసుకోవాలని, వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## రెప రెపలాడిన మువ్వన్నెల జెండా

**కోవెలకుంట్ల, అగస్టు 15, ప్రభాతవార్త :** పట్టణంలోని అన్ని ప్రభుత్వం ప్రభుత్వతేర కార్యాలయాలపై మువ్వన్నెల జెండా రెప రెపలాడింది. అందులో బాగంగా కోర్టు అవరణంలో జర్జి షేక్ అబ్దుల్ రహమాన్‌చ రెవెన్యు కార్యాలయంల తహశీలుదారు ప్రవీణ్‌కుమారెడ్డి గురుకలపాఠశాల్లో ప్రిన్సుపల్, వెలుగు అఫీసులో ఇంచార్జి ఎపియం గోపాలకృష్ణ, మండల పరిషత్ కారా ్యలంలో యంపిపి బీమిరెడ్డి రమాదేవి, హస్పటల్ నందు డాక్టరు చంద్రశేఖరరెడ్డి ప్రభుత ఓవ పాఠశాల్లో హెఛ్‌యం రాజయ్య, సప్తగిరిపాఠశాల్లో కరస్పాడెంట నాగేశ్వరరెడ్డి, ప్రగతిపబ్లిక్ పాఠశాల్లో కరస్పాడెంట్ గఫూరు, వికాస్‌లో కరస్పాడెంట్ వినోద్‌కుమారు, అదర్శలో కరస్పాడెంట్ శ్రీనివాసయాదవ్, చిదానందలో కరస్పాడెంట్ గురుస్వామి యాదవ్, సర్కిల కార్యాలయంలో సిఐ హనుమంతునాయక్, జెండాను అవిస్కరించారు.

## ప్రభుత్వ వైద్యశాలలో పనిచేసే కార్మికులకు రూ.21వేలు వేతనాలు పెంచాలి

**: పెండింగ్‌లో ఉన్న జీతాలను ఖాతాలలో జమ చేయాలి**

**ఆత్మకూరు, ఆగస్టు15, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యశాలలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపల్ కారి ్మకులతో సమా నంగా రూ. 21వేలు వేతనాలు పెంచి పెండింగ్‌లో ఉన్న జీతాలను తక్షణమే చెల్లించే విదంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూదోట ప్రకాష్‌రావు, నంద్యాల జిల్లా సెక్రటరి శ్రీనివాసులు, ఆత్మకూరు సిపిఐ తాలుక కార్యదర్శి ప్రతాప్‌లు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో పారిశుద్ధ్య కారి ్మకులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులను పలు సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ వైద్యశాలలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు నెలల తరబడి జీతాలు సరైన సమయంలో అందక తమ పిల్లల చదువులకు కుటుంబ పోషణకు ఇబ్బందిగా ఉందని గుర్తు చేశారు. కార్పోరేషన్ ద్వారా వీరి వేతనాలను చెల్లించే విదంగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పారిశుద్ధ్య కార్మికులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని వివరించారు. మున్సిపల్ కార్మికులతో సమానంగా ప్రభుత్వమే కార్పోరేషన్‌ల ద్వారా జీతాలు చెల్లించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వీరి జీవితాలకు బాటలు వేయాలని అన్నారు. ఒక ప్రాణానికి జన్మనిచ్చిన గాయాలతో రక్తం మరకలతో ఆసుపత్రికి వెళ్లితే ఆసుపత్రిని పరిశుభ్రతగా పనిచేస్తున్న కార్మికులపై ప్రభుత్వం దృష్టి సారించి వారికి కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించాలని ఎపి మెడికల్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి నాయకులు ప్రభుత్వాని కోరారు. వేతనాలు పెంచకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున్న ఆందోళనలు చేసేందుకు ఏఐటియుసి అనుబందం సిద్దంగా ఉందని ప్రభుత్వానికి తెలియజేశారు.

## కలెక్టరు చేతులమీదుగా ఉత్తమ సేవా పురస్కారం

**నందవరం, ఆగస్టు 15, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టరు రంజిత్ బాష, జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ బిందు మాదవ్ చేతుల మీదుగా ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజు నందవరం ఏపీఎం వీరన్న ఉత్తమ సేవా పురస్కారం, ప్రతిభ ఉద్యోగిగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా అవార్డు అందుకు ఏపీఎం కెసి వీరన్నకు నందవరం మండలం వైకెపి వెలుగు సిబ్బంది, విఓఏలు, పొదుపు సంఘాల మహిళలు శుభాకాంక్షలు తెలిపారు.

## వెలుగోడులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వెలుగోడు, ఆగస్టు 15, ప్రభాతవార్త:** వెలుగోడు మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఉదయం నుంచే పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా జాతీయ జెండాలను చేతపట్టి తమ తమ పాఠశాలలకు చేరుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాసగౌడ్, ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ రమేష్, గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ జైపాల్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ భూపాలుడు, లిటిల్ ఎంజెల్స్ పాఠశాలలో ఎంపీడిఓ అమానుల్లాలు జెండాను అవిష్కరించారు. ఆ పాఠశాలలో విద్యార్థులచే నిర్వహించబడిన కరాటే విన్యాసాలు, పిరమిడ్‌లు, జాతీయ గీతాల నృత్యప్రదర్శన, జాతీయ నాయకుల వేషదారణలు అందరిని ఆకట్టుకుంది. అనంతరం పాఠశాల విద్యార్థులచే భారీ జాతీయ జెండాను పట్టణంలో ప్రదర్శించారు. బృందావనం పాఠశాలలో కరస్పాండెంట్ ఫయాజ్ అలిఖాన్ జెండా అవిష్కరించారు. టిడిపి కార్యాలయంలో అన్నారపు శేషిరెడ్డి, వైసీపీ కార్యాలయంలో ఇలియాస్ ఖాన్, గాంధీ విగ్రహం వద్ద మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం జెండాను అవిష్కరించారు. అయా పాఠశాలల్లో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## స్వాతంత్ర దినోత్సవం సంధర్భంగా రోగులకు బ్రెడ్లు పంపిణి

**నందికొట్కూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



పట్టణంలని సి.ఎస్.ఐ.హైస్కూల్ 1980 -91 పూర్వపు విద్యార్థుల ఆధ్వర్యం లో స్తానిక ప్రభుత్వ వైద్యశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవం సంధర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో వేదవ్యాస్, సతీష్ మాట్లాడుతు వివిధ గ్రామీణ ప్రాంతాల నుండి చికిత్స నిమిత్తం వచ్చిన వారికి తమ వంతు సహాయంగా దేశ స్వాతంత్ర దినోత్సవం రోజు అందరు సంతోషంగా ఉండాలని గర్భిణీలకు, బాలింతలకు ఇతరుకు తమ వంతుగా చిన్న సహాయం చేస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పూర్వపు విద్యార్థులు నాగరాజు, రత్నాకర్, బోలు, హానుమన్న, రఫీ, ప్రసాద్, బాష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పాములపాడు, ఆగష్టు 15, ప్రభాతవార్త:** పాములపాడు మండలంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో మువ్వన్నెల జెండా రెప రెపలాడింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సరోజిని వర్జినీయా, తహశీల్దార్‌కార్యాలయంలో తహశీల్దార్ సుభద్రమ్మ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సురేష్‌బాబు, ఆయుర్వేద వైద్యశాలలో ఆయుర్వేద వైద్యాధికారి సావిత్రి, వేంపెంట పశువైద్యకేంద్రంలో పశువైద్యాధికారి భాస్కర్, వేంపెంట సొసైటిలో సిఈఓ శంకర్, సిబ్బంది శ్రీనివాసులు, వేంపెంట హైస్కూల్‌లో హెచ్‌ఎం కృష్ణమూర్తి, వివేకానంద హైస్కూల్‌లో పాఠశాల కరస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్, అయా ప్రభుత్వ పాఠశాలల్లో, కార్యాలయాల్లో జెండాను అవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకున్నారు. పాములపాడు కెజిబివి పాఠశాలలో విద్యార్థినిల వ్యాయామ విన్యాసాలతో అలరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యారులకు ఎస్ఓ రాజ్యలక్ష్మీ, ఎంపీపీ సరోజిని వర్జినీయా బహుమతులను అందజేశారు.

## ఎందరో త్యాగధనుల ఫలితమే ఈస్వాతంత్ర్యం

**కర్నూలు మున్సిపల్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** కర్నూలు నగరం పాతబస్తీలోని చారిత్రక కట్టడమైన గుమ్మజ్‌ను గురువారం నగర మేయర్ బి వై రామయ్య సందర్శించారు. అక్కడే చిన్నారులతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ ఎందరో తాగధనుల ఫలితమే మనం ఈనాడు స్వాతంత్ర్య దినోత్సవ ఫలాలు అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్‌చేసి చిన్నారులకు తినిపించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ షేక్ యూనుస్ బాష, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నందవరం, ఆగష్టు 15, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నందవరం పోలీస్‌స్టేషన్ నందు ఎస్ఐ తిమ్మయ్య, మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడిఓ దశరథ రామయ్య, ఎంపీపీ లక్ష్మీదేవమ్మ, విస్తరణాధికారి ఈశ్వరయ్య, ఏఎస్ఓ కృష్ణమూర్తి, ఏపీఓ శ్రీనివాసులు, సచివాలయం నందు మండల వైసీపీ కన్వీనర్ జె శివారెడ్డి గౌడ్, కార్యాలయ సిబ్బంది, కనకవీడు సచివాలయం నందు కె లక్ష్మీకాంతరెడ్డి, ముగతి గ్రామ సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, ఇబ్రహింపురం సర్పంచ్ నాగేశ్వర్‌రెడ్డి, జనసేన నాయకులు యల్లప్ప, బిజెపి నాయకులు కేశవరావు దేశాయ్, మాచాపురం మండల పరిషత్ పాఠశాల నందు వలి, సొసైటి కార్యాలయం నందు, కైరవాడి, గంగవరం, చిన్నకొత్తిలి, పెద్దకొత్తిలి, నాగలదిన్నె, గురజాలపేట, మిట్ట సోమాపురం, హలహర్వి, జగ్గాపురం, అయా గ్రామాల్లో అన్ని పార్టీలు, నాయకులు, ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అయా కార్యాలయాల ఎదుట మహాత్మగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి త్రివర్ణ జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. వాడ వాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడుతోంది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో అమరులైన తర్వాత స్వాతంత్ర్యం సాధించుకున్నామని వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి దేశం కోసం పోరాడారని వారందరికి మనం రుణపడి ఉంటామన్నారు. వారి అకాంక్షలకు అనుగుణంగా దేశం అన్నిరంగాల్లో ముందుకు వెళ్తుందన్నారు. ప్రతిఒక్కరు బాధ్యత గల పౌరులుగా దేశం కోసం, సమాజం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు శాలువలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## వాడవాడలా రెపరెప లాడిన మువ్వన్నెల జెండా

**నందికొట్కూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త:** 78వ స్వాతంత్ర దినోత్సవం పురష్కారించుకొని వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం వద్ద తహసిల్దార్ శ్రీనువాసులు, వ్యవసాయ కార్యాలయంలో ఏడిఏ జయశేఖర్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎం.డి.ఓ. శోభారాణి, ఎక్స్‌సైజ్ స్టేషన్‌లో సి.ఐ సీతారామిరెడ్డి, ఐసిడిఎస్ సి.డి.పి.ఓ. కోటేశ్వరి, పోలీసే స్టేషన్‌లో సి.ఐ.ప్రవీణ్‌కుమారెడ్డి, ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ షేక్ షావలి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.ఆర్.సునీత,, ఆర్టీసీ కార్యాలయంలో డిపో మేనేజర్ నాగేశ్వర్‌రావు, మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, శ్రీనవనంది హైస్కూల్‌లో ఛైర్మన్ బద్దుల శ్రీధర్, స్కాలర్స్ పాఠశాలలో కాళ్ళూరి శివప్రసాద్, పటేల్ సెంటర్‌లో బిజెపి నాయకులు జెండా విష్కరణ చేశారు. శ్లోకా పాఠశాలలో చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యాక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

## కష్టపడి కాకుండ.. ఇష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

**హొళగుంద, ఆగష్టు 15, ప్రభాతవార్త :** పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కష్టపడి కాకుండ..ఇష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని విద్యాకమిటీ ఛైర్మన్ బోయ రాము అన్నారు. గురువారం మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో ఎంపిపి పాఠశాల నందు హెచ్‌ఎం అంజి నాయక్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విద్యాకమిటీ ఛైర్మన్ రాము జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి, విద్యార్థినీలు కష్టపడి కాకుండ ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకుని కన్న తల్లిదండ్రులు, పాఠశాల, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్త మేనకరాణి, హెల్పర్ లక్ష్మి, గ్రామస్తులు కురువ మల్లయ్య, సోమశేఖర్‌గౌడ్, కట్టె వీరేష్, గోపాల్, మల్లయ్య, ఎర్రిస్వామి, శివన్న, సవారప్ప, తమ్మన్న తదితరులున్నారు.

## సంగొల్లి రాయన్న అడుగుజాడల్లో ప్రతిఒక్కరు నడవాలి

**ఆలూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త :** సంగొళ్లి రాయన్న అడుగుజాడల్లో ప్రతిఒక్కరు నడవాలని సంగొళ్లి రాయన్న సేన తాలుక అధ్యక్షులు పరసాల ఉమేష్ అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో తాలుక అధ్యక్షులు పరసాల ఉమేష్ ఆద్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మరియు సంగొళ్లి రాయన్న 226వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సంగొళ్లి రాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాయన్న సేన కమిటీ సభ్యులు మాట్లాడుతూ సంగొళ్లి రాయన్న జన్మదినం నాడే మన భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ఆయన మరణించిన రోజే గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. అలాగే బ్రిటీష్ వారితో చేసిన యుద్దంలో సంగొళ్లి రాయన్న మొట్టమొదటి వీరుడన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంగొళ్లి రాయన్నను గుర్తించి ఆయన పేరు మీద పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదాసి కురువ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్మోహన్, నాయకులు కురువల్లి రమేష్, ఎల్లార్తి ఎస్‌కె గిరి, గాదిలింగ, బసప్ప, మండల ప్రధాన కార్యదర్శి తిప్పేష్ తదితరులున్నారు.

## అమరవీరుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

**ఆలూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త :** అమరవీరుల త్యాగఫలమే స్వాతంత్ర్యమని తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, జ్యోతి దంపతులు అన్నారు. గురువారం పట్టణంలోని వైకుంఠం శివప్రసాద్ నివాసం నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేశారు. అలాగే మండల పరిధిలోని అరికెర గ్రామంలోని సచివాలయం నందు జెండావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైకుంఠం శివప్రసాద్, జ్యోతిలు హాజరై జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల కలల పంట మరెందరో అమరవీరుల త్యాగ ఫలమే ఈనాడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలమన్నారు. ఆ వీరుల త్యాగ ఫలం వృధాకాకుండ మన జాతి గౌరవాన్ని కాపాడడం మనందరి భాధ్యత అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు మన దేశ రక్షణకు, అభివృద్ధికి పాటుపడిన మహనీయులందరికి వందనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరికెర సర్పంచ్ నాగరాజు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు ఇచ్చిన తీర్పును వమ్ము చేయకుండా.. సుపరిపాలన

**: దేశంలోనే మన రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుదాం**

**: జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి**







**నంద్యాల, ఆగష్టు 15, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు ఇచ్చిన తీర్పును వమ్ము చేయకుండా సుపరిపాలన అందించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ప్రజల ఆకాంక్షలు, మనోభావాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తోంది సుపరిపాలనకు నాంది పలుకుతూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తొలిరోజే 5 కీలకమైన ఫైళ్ల పై సంతకాలు చేసి ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకున్నారని రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం స్తానిక పి.ఎస్.పి,సి.మరియు కె.వి.ఎస్.సి.ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సంధర్భంగా మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి జాతీయ జెండా విష్కరణ చేశారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణాతో కలిసి పెరేడ్ మైదానాన్ని పరిశీలించి సాయుధ దళాల వందనాన్ని స్వీరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు 16 వేల 347 టీచర్ పోస్టులతో మెగా డిఎస్సీ, సామాజిక ఫించన్లు రూ.4 వేలకు పెంపు అన్న క్యాంటీన్ల పునరుద్దరణ నైపుణ్యగణన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఏడాదికి 15 శాతం వృద్ధి సాధన సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం విజన్ ప్లాన్ను రూపొందిస్తోంది. అదే విధంగా 100 రోజులు, ఏడాది, 5 ఏళ్ల లక్ష్యాలతో జిల్లా స్థాయి ప్రణాళికను రూపొందించుకొని వాటి అమలు దిశగా ముందడుగు వేస్తున్నాం.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ :పేదల ముఖంలో చిరునవ్వులు నింపాలన్న ఉద్దేశ్యంతో వృద్ధులు, వితంతవులు తదితర 10 రకాల పింఛన్లను రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచాం. అలాగే వికలాంగుల పింఛను రూ.3 వేల నుండి రూ.6 వేల రూపాయలకు పెంచాం. పూర్తి వైకల్యం ఉన్నవారికి రూ.5 వేల నుండి రూ.15 వేలకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, కిడ్నీ, డయాలసిస్ రోగులకు 5 వేల రూపాయల నుండి 10 వేల రూపాయలకు పెంపు చేశాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జూలై నెలలో రూ.4 వేలతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన పెంచిన మొత్తం రూ.3 వేలను కలిపి మొత్తం రూ.7 వేలు అందించాం. జూలై, ఆగష్టు మాసాల్లో ఒకటవ తేదిన తెల్లవారుజామునే సచివాలయ సిబ్బంది ద్వారా గడప గడపకు వెళ్లి పింఛన్ మొత్తాన్ని అందించాం. శ్రీశైలం ప్రసాజెక్టు నుండి సాగునీటి కాలువల ద్వారా 5,40,766 ఎకరాలకు సాగునీటిని అందించామన్నారు. కె.సి.కెనాల్ కింద 1,69,745 ఎకరాలకు ఎస్.ఆర్.బి.సి.కాలువ ద్వారా 1,53,936 ఎకరాలకు తెలుగు గంగ పథకం కింద 1,24,459 ఎకరాలకు, 38 ఎత్తిపోతల పథకాల ద్వారా 58,75 వేల ఎకరాలకు సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్‌ద్వారా 21.300 ఎకరాలకు, హెచ్.ఎన్.ఎస్,.ఎస్.కాలువ ద్వారా2 వేల ఎకరాలకు సాగు నీటిని విడుదల చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద 2.50 లక్షల కుటుంబాలకు జాబ్ కార్డులు మంజూరు చేసి 2.42 మందికి ఉపాధి వేతనదారులకు పని దినాలు కల్పించా మన్నారు. అనంతరం స్వాతంత్ర సమరయోదుల కుటుంబాల సభ్యు లను సాంప్రదాయ రీతిలో శాలువాలు, పూలదండలతో ఘనంగా సన్మానించారు. శకటాల ప్రధర్శనలో ప్రథమ బహుమతి గ్రామీణ నీటి సరఫరా, ద్వితీయ బహుమతి విద్యాశాఖ, తృతీయ బహుమతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లకు మంత్రి మెమొంటోలను అందజేశారు. అలాగే ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలంధించిన జిల్లా అధికారులకు, ఉద్యోగులకు, మంత్రి, కలలెక్టర్ ప్రశంషా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణంలో ఉక్కపోత..!

- మండిపోతున్న ఎండలు..మఖ్య పెడుతున్న మబ్బులు..
- ప్రతి ఊరులో 37 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదు..
- ఎండుతున్న పంటలు, రైతులు గగ్గోలు..
- గణనీయంగా తగ్గిన వర్షపాతం..



**కోసిగి, ఆగస్టు 15, ప్రభాతవార్త** శ్రావణ మాసం అనగానే నల్లని మేఘాలు..చల్లని గాలులు, తడిసి ముద్దయే జడి వానలు.. నీటి మడుగులతో వరిచేలు గుర్తొస్తాయి..

కానీ ఈ శ్రావణంలో మాత్రం గ్రీష్మాన్ని(ఎండలను) గుర్తు చేస్తోంది.. వానలు మాట ఎలా ఉన్నా మండుతున్న ఎండలతో ప్రజలు ఆపసోపాలు పడుతున్నారు.. గత నాలుగు రోజుల నుంచి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఒకే విధంగా 37 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు తెలుస్తోంది.. గురువారం సైతం ఇదే ఒరవడి కొనసాగింది.. ఎర్రని ఎండను తట్టుకోలేక జనం బయటికి రావడం మానేశారు.. మధ్యాహ్నం ఒంటి గంటకే దుకాణాలు మూత పడుతున్నాయి.. దుకాణాదారులు ఉపశమనం కోసం మధ్యాహ్నం అంగళ్లను మూసి ఇళ్లల్లో విశ్రాంతి తీసుకుంటున్నారు.. ఇక ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో చెమటలతో అల్లాడుతున్నారు.. శీతల పానీయాల దుకాణాలకు గిరాకీలు కూడా రావడం లేదు..ఎండకాలం వెళ్లిన కేవలం రెండు వారాలు మాత్రమే చల్లబడగా తిరిగి ఎప్పటిలాగానే ఎండలు మండిపోతున్నాయని ప్రజలు వాపోతున్నారు..

**జెండా వందనం..ఉగ్గితో సతమతం:** పంద్రాగస్టు రోజు గురువారం ప్రతి చోట జాతీయ జెండాను ఎగరవేసారు.. అయితే ఉదయం నుండే వేడితోపాటు ఉగ్గి మొదలు కావడంతోజెండాను ఎగరవేసిన అనంతరం చేస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు విద్యార్థులు కాస్తా ఇబ్బంది పడ్డారు.. ముఖ్యంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి వచ్చిన పెద్దలు సైతం ఎండ ఉక్కను తట్టుకోలేక పోయారు.. దీంతో జెండా ఆవిష్కరణవెనువెంటనే చేసి వెళ్లారు..ఇందులో భాగంగా స్థానిక బాలికల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వేడితో విద్యార్థులు, టీచర్లుకాస్తా ఇబ్బందులు పడ్డారు..

**వర్షాలు బాగా తక్కువ:** శ్రావణంలో భారీ వర్షాలు కురవడం సహజం.. కానీ ఈ సారి రుతువు ఆరంభంలోనే మాత్రమే కురిసిన వర్షాలు, మేఘాలు మళ్లీ ఎక్కడా కూడ కనబడలేదు.. తెలంగాణా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలను ముంచేసిన వానలు సైతం కోస్తా ప్రాంతాన్ని రాయలసీమను పలకరించలేదు.. దీంతో ఎండలు కొనసాగుతూనే ఉన్నాయి.. జూన్ నెల 1వ తేది నుంచి ఆగస్టు 9వ తేది వరకు కర్నూలు జిల్లాలో సాధారణ వర్షపాతం మాత్రమే కురిసింది..అంతేకాక గత వారం రోజుల క్రితం కురిసిన వానలు కేవలం ముసురుగా కురిసాయి..అంతేగానీ భూమి లోపలి భాగం కూడా తడవని పరిస్థితి ఏర్పడింది..

**అనారోగ్యాలు:** విపరీతమైన వాతావరణ మార్పులతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు.. విష జ్వరాలు, కళ్ల కలకలు, ఇతర వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు.. వర్షాలు, ఆ వెంటనే తీవ్ర ఎండలు ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి..

**ఎండుతున్న నారుమళ్లు:** ఎండ తీవ్రతలకు నారుమడులో నీరు ఆవిరి అవుతుండడంతో నారుమడులు ఎండుతున్నాయి..మెట్ట ప్రాంతంలో ఇప్పుడిప్పుడే వరి నాట్లు పడుతున్నాయి.. సాగునీరు నడకలోనే ఆవిరి అవుతుండడంత పూర్తి స్థాయిలో మడులు చేరడం లేదు.. వరినాట్లు సైతం ఎండ దెబ్బకు ఎండుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు..

## మంత్రి చేతుల మీదుగా శ్రీశైలం సిఐకి ప్రశాంశపత్రం

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు15, ప్రబాతవార్త**

శ్రీశైలం ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్‌పేక్టర్ జి.ప్రసాదరావును ఆగస్టు 15 వ తేదిన 78 వ స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకోని ఉత్తమ సేవలకు జిల్లా మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి చేతుల మీదుగా నంద్యాల్లో ప్రశాంశ పత్రంను ఆందజేసి అభినందించారు.విధి నిర్వహణలో అంకితబావంతో పనిచేస్తు,సేవభావంతో అందరి మన్నన్నలు పొందడంతో ఈ యొక్క సేవ ప్రశాంశపత్రంకు ఎంపిక అయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా కేలేక్టర్ రాజకుమారి,జేసి విష్ణుచరణ్,జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్ తదితరులు పాల్గోన్నారు.అదే విధంగా పోలిస్‌స్టేషన్‌లో విధులు నిర్వరి_స్తున్న కానిస్టేబుల్స్‌కు కూడా ప్రశాంశ పత్రాలను అందుకోవడం జరిగింది.



## పంటపొలాల్లో పాదముద్రల కలకలం

- రంగంలోని అటవీశాఖ సిబ్బంది





**కొత్తపల్లి, ఆగష్టు 15, ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలంలోని ఎదురుపాడు గ్రామ సమీపంలోని మొక్కజొన్న పంట పొలాల్లో కొన్ని పాదముద్రలు గురువారం కలకలం రేపాయి. ఎదురుపాడు గ్రామానికి చెందిన చంద్రగౌడ్ అనే రైతు మొక్కజొన్న పొలాలకు నీరు పెట్టెందుకు వెళ్లి పొలాల్లో పాదముద్రలను చూసి పులిపాదముద్రలు అందోళన చెంది భయపడ్డాడు. ఆ విషయాన్ని చుట్టు ఉన్న రైతులకు తెలియజేశారు. రైతులు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అటవీశాఖ సిబ్బందిరంగంలోకి దిగింది. ఆత్మకూరు ఎఫ్ఎస్ జ్యోతి స్వరూప్ సంఘటన స్థలానికి చేరుకొని డ్రోన్ కెమెరాలతో పాదముద్ర జాడలను పసిగట్టెందుకు చుట్టు పరిసరప్రాంతాలను గస్తీ పడుతున్నారు. చుట్టు ఉన్న పంట పొలాలను డ్వాగ్‌స్వ్కాడ్ బృందం డ్రోన్ కెమెరాలతో వెతుకులాట మొదలుపెట్టారు. దీంతో రైతుల్లో ఒకింత భయం నెలకొంది. ఎప్పుడు ఏమి చూడాల్సి వస్తాదో అని అందోళన చెందుతున్నారు. ఎంత త్వరగా అటవీశాఖ సిబ్బంది జాడల అచూకి తెలుసుకొని రైతుల్లో నెలకొన్న భయాందోళన తొలగించాల్సి న అవసరం ఉందని రైతులు కోరుతున్నారు. ఇందులో డ్వాగ్ స్వ్కాడ్ ఎఫ్ఓ పీరా, డ్రోన్ టీమ్ పాల్గొన్నారు.

రైతులు అందోళన పడొద్దు...ఆత్మకూరు ఎఫ్ఎస్ జ్యోతి స్వరూప్: పాదము ద్రలను చూసి రైతులు ఎవరు అందోళన పడొద్దు. పొలాల్లోని పాదముద్రలను పరిశీలించాం అవి పులి పాదముద్రలా....? అడవి పిల్లి పాదముద్రలా...? అన్న విషయం నిగ్గుతెలుస్తాం. పాదముద్రలతో వాటి జాడలను కనుగొనేందుకు పది ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశాం. 20 మంది సిబ ్బందితో రాత్రి పొలాల్లో గాలింపు చర్యలు చేపడుతున్నాం. రైతులు భయాందోళన చెందాల్సి న అవసరం లేదన్నారు. త్వరలోనే పొలాల్లోని పాదముద్రలు ఏ జంతువువి అన్న విషయం వెల్లడిస్తామన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అపశృతి

- కింద పడ్డ యల్‌విడి స్క్రీన్.. మంత్రి, కలెక్టరుకు తృటిలో తప్పిన ప్రమాదము




**నంద్యాల, అగస్టు 15,ప్రభాతవార్తప్రతినిధి**

దేశ వ్యాప్తంగా 78వ స్వాతంత్ర వేడుకలు ఎంతో అర్భాటము చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారం రోజుల నుండి ప్రచారము నిర్వహిస్తున్నారు. అందులో బాంగా జిల్లా కేంద్రమైన నంద్యాలలో ప్రభుత్వం డిగ్రీ కాలేజి మైదానములో వేడుకలు ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅథిదిగా రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి, బిసి జనార్ధనరెడ్డి హాజరు అయిన వేడుకల్లో గౌరవ వందనము స్వీకరించారు. ప్రసంగము ముగిశాక అనంతరము బహుమతులను కూడా అందించారు.అటు తర్వాత వారు కిందకు తిగారో లేదో ఉన్నటుండి వేడుకల కోసవ ఏర్పాట్లు చేసిన యల్‌విడి స్క్రీన్ ఒక్క సారిగా విరిడి కింద పడింది.దీనితో అందరు భయబ్రాతులకు గురి అయ్యారు, అ వెంటనే అలర్టు అయిన సిబ్బంది ముందుకుగా విద్యుత్ కనెక్షన్ తప్పించారు. మొత్తం మీద స్వాతంత్ర దినోత్సవ వేడుకలో అపశృతి జరుగడముతో మంత్రికి, కలెక్టరు తృటిలో ప్రమాదము తపి ్పంది.

## ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

- ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్



**ఆలూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త**

ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగ ఫలితంతోనే మనకు స్వాతంత్ర్యం సాధ్యమైందని ఆలూరు తెదేపా ఇంచార్ జ వీరభద్రగౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని తెదేపా పార్టీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మూడు రంగుల జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ల ఆద్వర్యంలో ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఆగస్టు 15న అన్నా క్యాంటీన్‌లను ప్రారంభించారన్నారు. అలాగే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తారన్నారు. సిఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వీరేష్,తెదేపా నాయకులు చంద్రశేఖర్,నరసప్ప,కొమ్ము రామాంజి,వీరనాగ,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఆదోని, ఆగస్టు 15, ప్రభాతవార్త**



78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. గురువారం ఎమ్మెల్యే పార్థసారథి ,చైర్‌పర్సన్‌లు జాతీయ జెండావిష్కరణ చేశారు. అలాగే పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ మీనాక్షినాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## ప్రతిభకు పట్టం - డిజిపిసిల్వర్ మెడల్ సాదించిన హెడ్ కానిస్టేబుల్



**నంద్యాల, అగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి**

అదికారులు అప్పగించిన పనిని ఎంత కష్ట సాధ్యము అయిన ప్రాణాలకు తెగించి దానిని సాదించేంద వరకు ఇళ్లు బార్య పిల్లలు అతని కనిపించరు అందుకే ఏటా స్వాతంత్ర దినోత్సవము రోజును అతనికి ప్రసంశా పత్రము అదికారుల తీసి పెట్టినట్లే ఎందుకు కంటారా పోలీసు శాఖలో అదికూడా కానిస్టేబుల్ ర్యాంకులో ఎంత కష్టమైన పనిని కూడా సాదించుకుని రావడము అంటే చిన్న పని అలాంటి పనిని హెడ్ కానిస్టేబుల్ ఇబ్రహీం చేస్తున్నాడు అందుకే అతనికి ఈ ఏడాదికి డిజిపి అందించే సిల్వర్ మెడల్ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ద్దరెడ్డి ప్రభుత్వం తరుపున అందించారు.

## వీరుల త్యాగఫలం నేటి స్వాతంత్ర్య దినోత్సవం



**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 15, ప్రభాతవార్త:**

దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో చేసిన పోరాటాలు, అమరవీరుల త్యాగాలకు ప్రతిఫలంగానే ఈస్వాతంత్ర్య ఫలాలు లభించాయని నగర మేయర్ బి వై రామయ్య అన్నారు. గురువారం నగరపాలక కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత ్సవ వేడుకలు అంగరంగవైభవంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా మేయర్ బి వై రామయ్య, కమిషనరు పివి రామలింగేశ్వర్‌లు హాజరయ్యారు. ముందుగా స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. తర్వాత జాతీయ జెండాను ఎగురవేసి వేదికపై ప్రసంగించారు. హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులు, సిబ్బంది చేత కమిషనరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈలు షాకీర్, శేషసాయి, డిసిపి సంధ్య, మేనేజరు చిన్నరాముడు, ఆర్ఓ జునైద్, ఇశ్రాయోలు సెక్రెటరీ నాగరాజు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి నగదు బహుమతి



**అవుకు, 15 ఆగష్టు, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో 566మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచిన వై.ధరున్‌కుమార్‌కు అదే గ్రామానికి చెందిన పడమల్ల అదేప్ప కుమారుడు పడమల్ల ఆనంద్ రూ.5,016ల నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింగయ్య మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యాభ్యాసం చేసి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న ఆనంద్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం స్కూల్ టాపర్‌గా వచ్చిన విద్యార్థులకు ఆర్థికంగా సహాయం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఏడాది తమ పాఠశాల విద్యార్థుల ప్రగతికి ఆర్థిక సహాయం అందిస్తున్న పడమల్ల ఆనంద్‌కు మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నంద్యాల, ఆగష్టు 15, ప్రభాతవార్త:**

స్తానిక బారతీయ జనతా పార్టీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా కో-ఆర్డీనేటర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు మన దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహానీయులు ప్రాణ త్యాగాలు చేశారని వారి త్యాగఫలాలు నేడు మనం అనుభవిస్తున్నామని, దేశంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే దేశ ప్రధాని నరేంద్ర మోడీ అకాంక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిలా కిసాన్ మోర్చా నాయకులు తాడి రామక్రిష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, స్వామిరెడ్డి, రేష్‌రెడ్డి, ఉపేంద్రరెడ్డి, బత్తిని స్వాతి, అరుణ, సుజిత, మానస, నాగేశ్వరరావు, ప్రశాంత్, గాండ్ల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో రెపరెపాలాడిన జాతీయపతాకం

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు15, ప్రభాతవార్త**



శ్రీశైలక్షేత్రంలో 78వ ఘనతంత్ర వేడుకలను పురస్కరించుకోని పరిపాలన భవన ఆవరణలో జాతీయ పతాకం రెపరెపాలాడింది.క్షేత్ర పరిపాలన ఆదికారి డి.పెద్దిరాజు జాతీయ పతాకంను ఎగురవేసి గౌరవ వందనం చేసారు.ఈక్రమంలోనే ఈఓ పెద్దిరాజుకు సే ్పషల్ ప్రొటేక్షన్‌పోర్స్ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. జాతీపిత మహత్మా గాందీ చిత్రపటంకు పూలమాల వేసి నివాళులు ఆర్పించారు.తదుపరి ఈఓ మాట్లడుతూ ఘనతంత్ర వేడకల విశిష్టతను తెలిపారు.ఈ కార్య క్రమంలో దేవస్థానం అర్చకస్వాములు, అదికారులు,సేక్యూర్యటి సిబ్బంది, వేద విధ్యార్దులు తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు, ఆగష్టు15, ప్రభాతవార్త:**





ప్రభుత్వ కార్యాలయాలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురష్కరించు కున్నారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు డివిజన్ పరిధిలోని శ్రీశైలం నియోజకవర్గంలో రెవెన్యూ డివిజన్ అధికారి మిరియాల దాసు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల ఎంపిడిఓ మోహన్‌కుమార్ ఆధ్వర్యంలో జాతీయ పథకాని ఆవిష్కరించారు. ఆత్మకూరు అర్బన్ సిఐ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో పంద్రాగష్టు వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. తహశీల్దార్ కార్యాలయంలో రత ్నరాధిక ఆధ్వర ్యంలో మువ్వవెన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. సబ్ ట్రెజరి కార్యాలయంలో ఎపిఎన్‌జిఓస్ తాలుక అధ్యక్షులు సాజిద్‌బాష ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఇంచార్జ్ డాక్టర్ అరుణ జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు. సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో రిజిస్ట్రర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ ప్రాజెక్టులో ఇంచార్జ్ సూర్యకుమారి, మున్సిపల్ కమీషనర్ హరిప్రసాద్, వ్యవసాయశాఖ డివిజన్ అధికారి ఆంజనేయులు, మండల అధికారి విష్ణువర్దన్‌రెడ్డి, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ రాయుడు, విద్యుత్ శాఖ ఏడి రమేష్‌బాబు, అగ్నిమాపక శాఖలో బీముదునాయక్, సెబ్‌శాఖ ఆధ్వర్యంలో సిఐ మారుతిరావు, మహిళ మండల సమైఖ్య కార్యాలయంలో ఉమామహేశ్వరితో పాటు పలు సచివాలయాలు ప్రభుత్వ పాఠశాలలో విద్యాకమిటి చైర్మన్, ఉప చైర్మన్‌లు పలు ప్రవేట్ పాఠశాలలో సంస్కృతిక కార్యక్రమాలు, సచివాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పండులాగ జరుపుకున్నారు.